# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 331 | హైదరాబాద్ | సోమవారం | 19-05-2025 | పేజీలు: 08




## మీర్‌చౌక్ అగ్నిప్రమద ఘటనపై కేటీఆర్ దిగ్భ్రాంతి..

- హైదరాబాద్ అగ్ని ప్రమాదంపై స్పందించిన కేటీఆర్
- ఈ విషాద ఘటన హృదయవిదారకంగా ఉందన్న కేటీఆర్
- బాధిత కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం
- గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థన

2

## అగ్ని ప్రమాదంపై హరీష్ రావు ఆవేదన

- పాత బస్తీలో గుల్జార్ హౌస్ సమీపంలో అగ్నిప్రమాదం
- రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్



2


## పాతబస్తీ గుల్జార్ హౌస్ లో
# అగ్నిప్రమాదం

**జీ ప్లస్ రెండంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం**

**సంఘటనా స్థలానికి మంత్రి పొన్నం...కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**ఉస్మానియా మార్చురీకి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ**

- 17మంది విషాదాంతం
- ఒకే కుటుంబానికి చెందిన 10 మంది మృతి
- ప్రాణాపాయ స్థితిలో మరికొందరు
- ఎప్పటికప్పుడు సీఎం సమీక్ష
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పీఎం
- సీఎంకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్న ఏఐసీసీ అధ్యక్షుడు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్, హరీష్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

పాతబస్తీ గుల్జార్ హౌస్ ప్రాంతంలో ఆదివారం ఉదయం ఘోరం జరిగింది. గ్రౌండ్ ప్లస్ రెండంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంట్లో ఒకే కుటుంబానికి చెందిన 17మంది మృత్యువాత పడ్డారు. మరి కొందరు వేర్వేరు ఆస్పత్రుల్లో

మిగతా 2వ పేజీలో


## అగ్నిప్రమాదంపై
# విచారణకు సీఎం ఆదేశాలు..

- అసలైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశం
- మరోసారి ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారణ చర్యలు
- ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్న సీఎం
- 17 మంది మృతి చెందడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి విచారం



**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

గుల్జార్హౌజ్లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి దారి తీసిన అసలైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారణ చర్యలను చేపట్టేందుకు, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిలో 17 మంది మృతి చెందడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు



సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో

## మీర్ చౌక్ అగ్నిప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి


- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50 వేల సాయం
- ప్రమాదంలో 17కు చేరిన మృతుల సంఖ్య



2

## దేశ వ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లు ప్రారంభించనున్న మోడీ..

- తెలంగాణలో బేగం పేట, వరంగల్, కరీంనగర్ స్టేషన్లు
- ఈ విషయాన్ని వెల్లడించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- అందులో కరీంనగర్ ఉండటం సంతోషమన్న మంత్రి



2

## రియల్ ఎస్టేట్
# దివాలా!..

- సర్కారుకు సగం కూడా రాని రిజిస్ట్రేషన్ల రాబడి
- కరోనా కష్ట కాలంకన్నా దారుణంగా పతనం
- కేసీఆర్ పాలనలో 'రియల్' రంగం కళకళ
- ఖజానాకు నాలుగున్నర రెట్లు పెరిగినఆదాయం
- రియల్ ఎస్టేట్‌పై పిడుగుగా మారిన కాంగ్రెస్
- ఏడాదిన్నరలో 40% పడిపోయిన ఆదాయం



2

## మందు బాబులకు బిగ్ షాక్..

- దుకాణాలకు సర్క్యులర్లు పంపిన ఎక్సైజ్ శాఖ
- 180 ml(క్వార్టర్) బాటిల్ పై10 రూపాయలు
- ఆఫ్ బాటిల్ కి రూ.20, ఫుల్ బాటిల్ పై రూ. 40 పెంపు
- అధికారికంగా ప్రకటించని ఎక్సైజ్ శాఖ



2

## హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం..




2

- మైలార్ దేవ్ పల్లెలో మరో అగ్నిప్రమాదం
- మూడంతస్తుల భవనంలో చెలరేగిన మంటలు
- భవనంలో చిక్కుకున్న 53 మంది
- భవనం మెట్ల దగ్గరే భారీ అగ్నిప్రమాదం
- టెర్రస్ పైకి వెళ్లి ఆహాకారాలు చేసిన జనాలు
- సంఘటన స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజన్లు
- అందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన సిబ్బంది

## హైదరాబాద్‌లో పేలుళ్లకు ప్లాన్..

- హైదరాబాద్ లో పేలుళ్ల కుట్ర భగ్నం
- ఏపీ, తెలంగాణ పోలీసుల జాయింట్ ఆపరేషన్
- హైదరాబాద్ లో పేలుళ్లకు ప్లాన్ చేసిన వ్యక్తులు అరెస్ట్



3

# పాతబస్తీ గుల్జార్ హౌస్ లో అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. మృతుల్లో పదేళ్ల వయసులోపు చిన్నారులు 8మంది ఉండగా 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు 4గురు ఉన్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా తలెత్తిన మంటలతో ఏసీ కంప్రెషర్ పేలి పోటంతోనే ప్రమాదం జరిగినట్టుగా భావిస్తున్నారు. ఒక్కసారిగా అగ్నికీలలు నాలుకలు చాచి విస్తరించటం...దట్టమైన పొగ అలుముకోవటం...బయటకు రావటానికి ఒకే ఇరుకు దారి ఉండటం వల్లనే ప్రాణనష్టం అధికంగా సంభవించింది. భవనంలో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ప్రమాదానికి గురైన భవనానికి పక్కనే ఉన్న మరో బిల్డింగ్ గోడకు స్థానికుల సహాయంతో రంధ్రం చేసిన సిబ్బంది అతి కష్టం మీద గాయపడ్డ వారిని బయటకు తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సహాయక చర్యలను పర్యవేక్షించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రధాన మంత్రి మోడీ కూడా జరిగిన దుర్ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా అగ్నిప్రమాదంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఇక, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఇక, బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తోపాటు పలువురు నేతలు కూడా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

జువెలరీ షాప్ నడిపిస్తున్న పంకజ్ కుటుంబం గుల్జార్ హౌస్ ప్రాంతంలో నివాసముంటోంది. భవనం గ్రౌండ్ ఫ్లోర్ లో దుకాణం ఉండగా మొదటి, రెండో అంతస్తుల్లో కుటుంబం నివాసముంటోంది. శనివారం రాత్రి వ్యాపార లావాదేవీలు ముగిసిన తరువాత పంకజ్ దుకాణం షట్టర్లు వేసేసి లాక్ చేశాడు. దాని పక్కనే పై అంతస్తులకు వెళ్లటానికి మెట్లు ఉన్నాయి. అక్కడ కూడా ఉన్న షట్టర్ ను మూసి వేసిన పంకజ్ తాళాలు వేశాడు. ఇక, వేసవి సెలవులు కావటంతో అత్తాపూర్ లో ఉంటున్న అతని సోదరి, ఆమె పిల్లలు, బంజారాహిల్స్ ప్రాంతం నుంచి వచ్చిన మరికొందరు బంధువులు అంతా కలిసి ముప్పయి మంది భోజనాలు చేశారు. ఆ తరువాత నిద్రపోయారు.

**ఉదయం 6గంటల సమయంలో...**

కాగా, శనివారం తెల్లవారుఝాము 5.30గంటల సమయంలో భవనం మొదటి అంతస్తులో షార్ట్ సర్క్యూట్ సంభవించి నిప్పురవ్వలు ఎగిసి పడ్డాయి. అదే సమయంలో ఏసీ కంప్రెషర్ పేలి పోయింది. దాంతోపాటు గ్యాస్ సిలిండర్లు కూడా పేలాయి. దాంతో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. ఇటీవలే చెక్కతో ఇంటీరియర్ డిజైనింగ్ చేయటం... మంటలు ఎగిసిన చోట తేలికగా మండే స్వభావం ఉన్న వస్తువులు ఉండటంతో చూస్తుండగానే అగ్ని కీలలు నాలుకలు చాచి విస్తరించాయి. ఆ సమయంలో పంకజ్ తోపాటు అతని కుటుంబ సభ్యులు, బంధువులు అంతా గాఢ నిద్రలో ఉన్నారు. ఏసీ కంప్రెషర్, గ్యాస్ సిలిండర్ల పేలుళ్ల చప్పుళ్లతో నిద్ర మేల్కున్నారు. చూడగా అప్పటికే మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి. ఇల్లంతా దట్టమైన పొగ అలుముకుని ఉంది. బయటకు వచ్చే మెట్ల మార్గం వైపు కూడా మంటలు ఎగిసి పడుతూ కనిపించాయి. దాంతో ప్రహ్లాద్ (70), మున్నీబాయి (70), రాజేందర్ మోడీ(65), సుమిత్ర (60)లు చిన్నపిల్లలైన హమేయ్ (7), ప్రియాంశ్ (4), ఇరాజ్ (2), ఆరుషి (3), రిషబ్ (4), ప్రథమ్ (18 నెలలు), అనుయాన్ (3), ఇద్దూ (4)లను తీసుకుని ఓ గదిలోకి వెళ్లి తలుపులు మూసేసుకున్నారు. అభిషేక్ (31), శీతల్ (35), వర్ష (35), పంకజ్ (36), రజిని (32)లు మరో గదిలోకి వెళ్లి తలుపులు పెట్టుకున్నారు. మంటలు అంతకంతకు పెద్దవవుతుండటం...పొగ గదుల్లో నిండి పోతుండటంతో ధైర్యం చేసిన రజిని, వర్షలు బాల్కనీలోకి వచ్చి తమను రక్షించాలంటూ పెద్దగా కేకలు పెట్టారు. ఆ సమయంలో అక్కడి నుంచి వెళుతున్న మీర్జాతోపాటు మరికొందరు ఏం జరిగిందని ప్రశ్నించగా అగ్ని ప్రమాదం జరిగిందని, ఇంట్లో చిన్నపిల్లలు, ముసలివాళ్లు ఉన్నారని చెప్పారు. వెంటనే మెట్ల మార్గం షట్టర్ తాళాలు పగులగొట్టిన మీర్జా మరికొందరు పైకి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆ మార్గం మొత్తం దట్టమైన పొగతో నిండిపోవటంతోపాటు మంటలు కనిపించాయి. ఈలోపు సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో అక్కడికి చేరుకున్నారు. మంటలు ఆర్పే ప్రయత్నాలు ప్రారంభించారు. తీవ్రత ఎక్కువగా ఉండటంతో పరిస్థితిని పై అధికారులకు తెలియచేశారు. దాంతో ఉన్నతాధికారులు మొఘల్ పురా, హైకోర్టు, గౌలిగూడ, సాలార్ జంగ్ మ్యూజియం, చందూలాల్ బారాదరి, ఎల్బీనగర్, గాంధీ ఆస్పత్రి ఔట్ పోస్ట్, రాజేంద్రనగర్, సచివాలయం, లంగర్ హౌస్ తదితర ప్రాంతాల నుంచి మొత్తం 12 ఫైరింజన్లను అక్కడికి పంపించారు. వీటితోపాటు లోపల చిక్కుకు పోయిన వారిని కాపాడేందుకు హైడ్రాలిక్ ప్లాట్ ఫాంతో ఉన్న హైడ్రాలిక్ టెండర్ ను కూడా తరలించారు. ఇక, రంగంలోకి దిగిన పోలీసులు సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చార్మినార్ వైపు వచ్చే అన్ని రహదారులను మూసివేసి ట్రాఫిక్ ను మళ్లించారు. ప్రమాదం జరిగిన చోట రోడ్లు చిన్నవిగా ఉండటంతో ఫైరింజన్లు వెంటనే దుర్ఘటనా స్థలానికి చేరుకోవటంలో సమస్యలు తలెత్తాయి. దాంతో కొందరు స్థానికులు ప్రమాదానికి గురైన భవనం పక్కనే ఉన్న మరో బిల్డింగ్ గోడకు రంధ్రం చేశారు. ఈలోపు అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు కొందరు పొగతో నిండిపోయిన మెట్ల మీదుగానే భవనం లోపలికి చేరుకున్నారు.

**తలుపులు తెరిచి చూడగా...**

లోపలికి చేరుకున్న వెంటనే ఓ గది తలుపులు తెరిచి చూడగా దాంట్లో ప్రహ్లాద్ (70), మున్నీబాయి (70), రాజేందర్ మోడీ(65), సుమిత్ర (60)లు చిన్న పిల్లలైన హమేయ్ (7), ప్రియాంశ్ (4), ఇరాజ్ (2), ఆరుషి (3), రిషబ్ (4), ప్రథమ్ (18 నెలలు), అనుయాన్ (3), ఇద్దూ (4)లు పొగతో ఊపిరి ఆడక స్పృహ కోల్పోయి కనిపించారు. ఇతర గదుల్లో మిగితా వారు కాలిన గాయాలకు గురై అగుపించారు. ప్రమాద తీవ్ర దృష్ట్యా ముందుగానే రప్పించిన 14 అంబులెన్సుల్లో వీరిని మలక్ పేట యశోధ, డీఆర్డీవో అపోలో, హైదర్ గూడ అపోలో, నాంపల్లి కేర్ హాస్పిటల్లతోపాటు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వీరిలో 17మంది చనిపోయారు. మిగితా వారు చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి ఆందోళనాకరంగా ఉన్నట్టు సమాచారం.

**మార్చురీ వద్దకు డిప్యూటీ సీఎం...**

అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి మృతదేహాలకు ఉస్మానియా ఆస్పత్రి మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ అంబులెన్సుల్లో అత్తాపూర్, బంజారాహిల్స్ లోని వారి నివాసాలకు పంపించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ అక్కడికి వచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**మంత్రిని పంపించిన సీఎం...**

ప్రమాదం గురించి తెలియగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ను దుర్ఘటనా స్థలానికి పంపించారు. సహాయక చర్యలు అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ క్రమంలో ప్రమాద స్థలానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను అడిగి దుర్ఘటన కారణాలను తెలుసుకున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. జరిగింది అత్యంత బాధాకరమైన సంఘటన అన్న మంత్రి పొన్నం ప్రభాకర్ బాధితుల కుటుంబాలను ఆదుకోవటానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూ సమీక్ష జరుపుతున్నట్టు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ప్రమాద స్థలానికి వచ్చారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ అగ్నిమాపక శాఖకు మరిన్ని అధునాతన పరికరాలను సమకూర్చాల్సిన అవసరాన్ని ఈ ప్రమాదం తెలియచేస్తోందని వ్యాఖ్యానించారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో ప్రమాద స్థలానికి రాకపోవటం వల్లనే ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందన్నారు. ఇక, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి ప్రమాద స్థలం వద్ద మాట్లాడుతూ సమాచారం అందిన వెంటనే తమ సిబ్బంది ప్రమాద స్థలానికి వచ్చారన్నారు. మంటలను ఆర్పటంతోపాటు లోపల చిక్కుకున్న వారిని రక్షించటానికి అన్ని చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావించగా దీనిని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను అని అన్నారు. ప్రమాద స్థలాన్ని డీజీపీ జితేందర్, కమిషనర్ ఆనంద్, దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రాతోపాటు పలువురు ఉన్నతాధికారులు సందర్శించారు. పార్లమెంట్ సభ్యుడు అనిల్ యాదవ్, స్థానిక మజ్లీస్ ఎమ్మెల్యే కూడా వచ్చి సహాయక చర్యలను పర్యవేక్షించారు.

# 102 రైల్వే స్టేషన్లు ప్రారంభించనున్న మోడీ..

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభించబోతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో 3 రైల్వే స్టేషన్లు (బేగంపేట, వరంగల్, కరీంనగర్) ఉంటే అందులో మన కరీంనగర్ ఉండటం సంతోషంగా ఉందన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ అద్భుతంగా మారిందని..త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా ఆధునీకీకరించబోతున్నామన్నారు. తీగలగుట్ట ఆర్వోబీ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ. 2కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రారంభించబోతున్నామని చెప్పారు. ఉప్పల్ ఆర్వోబీ పనుల జాప్యంపై కాంట్రాక్టర్, అధికారులను మందలించామని పేర్కొన్నారు.

“జూన్ నాటికి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వన్ లైన్ పనులను పూర్తి చేయాలని ఆదేశించాం. 10 ఏళ్ల క్రితం రైల్వే స్టేషన్ల దుస్థితి ఎలా ఉండేదో అందరూ చూశారు. ‘‘అమృత్ భారత్’’ పథకం కింద దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశవ్యాప్తంగా 1350 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తున్నాం. తెలంగాణలో 2 వేల కోట్లతో 40 రైల్వే రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారిపోయాయి. ‘‘అమృత్ భారత్’’ కింద కరీంనగర్ రైల్వే స్టేషన్ కు 33 కోట్ల 30 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి. 2023 ఆగస్టులో అభివృద్ధి పనులు స్టార్ట్ చేసి 21 నెలల్లోనే పూర్తి చేసిన అధికారులకు అభినందనలు. ఈ రైల్వే స్టేషన్ ఆధునీకరణలో భాగంగా 2 ఎంఎంటీఎస్ ప్లాట్ ఫాంలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్ల ఏర్పాటు భేష్ . తెలంగాణలో రైల్వే అభివృద్ధికి 32 వేల 940 కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశాం. ఈ ఒక్క ఏడాదే 5 వేల 336 వేల కోట్లు కేటాయింపు. నాచారం రైల్వే టెర్మినల్ ను అద్భుతంగా నిర్మించుకున్నాం. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కొనసాగుతున్నాయి. 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తున్నాం. కేంద్రం ఏం చేసిందని ప్రశ్నించే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు అభివృద్ధి పనులే నిదర్శనం.” అని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# రియల్ ఎస్టేట్ దివాలా!..

- సర్కారుకు సగం కూడా రాని రిజిస్ట్రేషన్ల రాబడి
- కరోనా కష్ట కాలంకన్నా దారుణంగా పతనం
- కేసీఆర్ పాలనలో ‘రియల్’ రంగం కళకళ
- ఖజానాకు నాలుగున్నర రెట్లు పెరిగినఆదాయం
- రియల్ ఎస్టేట్‌పై పిడుగుగా మారిన కాంగ్రెస్
- ఏడాదిన్నరలో 40% పడిపోయిన ఆదాయం

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంపై కాంగ్రెస్ పాలన పిడుగుపాటుగా మారింది. లావాదేవీలు పడిపోయి ఏడాదిన్నర కాలంలోనే దివాలా తీసే పరిస్థితి దాపురించింది. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కనీవినీ ఎరుగనంతగా రాబడి క్షీణించింది. 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం కాగ్‌కు సమర్పించిన నివేదికను పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతున్నది. గతేడాది రూ.18228 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేయగా.. కేవలం రూ.8473 కోట్లు మాత్రమే వచ్చాయి. అంటే.. అనుకున్నదాంట్లో 46.48% ఆదాయం మాత్రమే సాధించగలిగింది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఏటా ఖజానాకు ప్రత్యక్షంగా దాదాపు 10 శాతం, పరోక్షంగా మరింత ఆదాయాన్ని సమకూర్చుతూ కీలకంగా ఉండేది. కానీ నిరుడు సగానికిపైగా పడిపోయింది. చివరికి.. కరోనా విపత్తు కంటే ఎక్కువగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రభావం చూపిందని గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేసీఆర్ పాలనలో రియల్ ఎస్టేట్ ఆదాయం ఏటేటా పెరుగుతూరాగా.. రాష్ట్ర చరిత్రలో తొలిసారి కాంగ్రెస్ హయాంలో తిరోగమనం నమోదైంది.

**కరోనాను మించిన విపత్తు**

202021 ఆర్థిక సంవత్సరంలో కరోనా విపత్తు, లాక్‌డౌన్‌తో రియల్‌ఎస్టేట్ రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనైంది. ఆ సంవత్సరంలో కూడా ప్రభుత్వం అంచనా వేసినదాంట్లో స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా 52 శాతం ఆదాయం వచ్చింది. 202122లో సెకండ్ వేవ్ విజృంభించినా, .. భూలావాదేవీలను అడ్డుకోలేకపోయింది. దీంతో ఆ ఏడాది అంచనాలో 98 శాతం రాబడి వచ్చింది. కొవిడ్ తర్వాత చాలామంది స్థిరాస్తిలో పెట్టుబడులు పెట్టారు. తెలంగాణలో భూముల ధరలు వేగంగా పెరుగుతుండటంతో మెరుగైన లాభాలు వస్తాయనే ఉద్దేశంతో బంగారం, స్టాక్స్ కంటే కూడా భూ లావాదేవీలకు మొగ్గు చూపారు. ఫలితంగా కొవిడ్‌కు ముందు వరకు రూ.7 వేల కోట్లు దాటని స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం.. కొవిడ్ తర్వాత 2021 22 ఆర్థిక సంవత్సరంలో రూ.12 వేల కోట్లను దాటేసింది. ఇది తెలంగాణ రియల్‌ఎస్టేట్ రంగం పటిష్టతకు నిదర్శనంగా నిలిచింది. ఆ తర్వాత 202223లో రాబడి రూ.14వేల కోట్లు దాటింది. కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాదిన్నర తిరగకముందే స్థిరాస్తి రంగం కుప్పకూలింది. లక్ష్యంలో 46 శాతం ఆదాయం మాత్రమే సాధించి.. కొవిడ్‌ను మించిన విపత్తుగా మారింది.

**ఏడాదిన్నరలోనే నేలచూపులు**

ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో స్థిరాస్తిరంగం నేలచూపులు చూస్తున్నది. భూముల కొనుగోళ్లు, అమ్మకాలు భారీగా పడిపోయాయి. స్టాంపులు రిజిస్ట్రేజన్ల శాఖకు వచ్చిన ఆదాయమే ఇందుకు నిదర్శనం. కాళేశ్వరం పక్కనబెట్టడం, వ్యవసాయ రంగంలో ఒడిదుడుకులు వంటివి గ్రామీణ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీశాయని నిపుణులు చెప్తున్నారు. ఇక.. హైదరాబాద్‌లో హైడ్రా ద్వారా అడ్డగోలుగా కూల్చివేతలు చేపట్టడంతో తీవ్ర ప్రభావం పడిందని అంటున్నారు. గతంలో లేక్‌వ్యూ ఫ్లాట్లు, విల్లాల అమ్మకాలు జోరుగా సాగేవని, హైడ్రా ఎఫెక్ట్‌తో ఇప్పుడు చెరువుల దగ్గరలో ఉన్న నిర్మాణాలంటేనే భయపడుతున్నారని చెప్తున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు అంటూ కొర్రీలు పెడుతుండటంతో ఫ్లాట్లు, ఫ్లాట్లు కొనాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్నారని చెప్తున్నారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పేరుతో బఫర్ జోన్‌లో నిర్మాణాలు కూల్చేస్తారన్న వార్తలు సైతం ఇబ్బంది పెట్టాయని, ఇక ఫార్మాసిటీ రద్దు ప్రకటన, ఫోర్త్‌సిటీ పేరుతో చేసిన హడావుడి బెడిసికొట్టాయని వారు విశ్లేషిస్తున్నారు. వీటన్నింటి ఫలితంగా రియల్ ఎస్టేట్‌కు గుండెకాయ వంటి హైదరాబాద్‌లో నిర్మాణరంగం కుప్పకూలినట్టు చెప్తున్నారు.



**ఇద్దరు రియల్టర్ల ఆత్మహత్య**

ఓవైపు అమ్మకాలు పడిపోవడం, మరోవైపు పెట్టుబడులు వెనక్కి రాకపోవడం, అప్పులు ఇచ్చినవారి ఒత్తిళ్లు తట్టుకోలేక రియల్ వ్యాపారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంపల్లికి చెందిన వేణుగోపాల్‌రెడ్డి (39) అనే బిల్డర్.. తాను నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్లు అమ్ముడుపోక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో నర్సింహాగౌడ్ అనే రియల్టర్ ఈ ఏడాది ఫిబ్రవరిలో బలవన్మరణానికి పాల్పడ్డారు.

**కేసీఆర్ పాలనలో రూ.14 వేల కోట్లకు..**

తెలంగాణ ఏర్పడినప్పుడు స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా ఖజానాకు వచ్చిన ఆదాయం రూ.3,105 కోట్లు మాత్రమే. 202223 నాటికి రూ.14,228 కోట్లకు పెరిగింది. అంటే.. ఆదాయం నాలుగున్నర రెట్లు పెరిగింది. సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నిర్మాణం, అనేక పథకాలు, కార్యక్రమాలతో వ్యవసాయ రంగాన్ని బాగుచేయడం, భారీగా పరిశ్రమల రాక, కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల వృద్ధి.. ఇలా పక్కా ప్రణాళికతో నిర్మాణాత్మకంగా అభివృద్ధి జరిగింది. దీంతో అదేస్థాయిలో రియల్టీ కార్యకలాపాలు పెరిగాయి. రాష్ట్ర ఏర్పాటుకు ముందు రూ.2 లక్షలు కూడా పలకని ఎకరం భూమి విలువ.. పదేండ్లలో అనేక రెట్లు పెరిగింది. మారుమూల ప్రాంతాల్లోనూ రూ.3050 లక్షలు పలికింది. హైదరాబాద్‌లో ఎకరం భూమి రూ.100 కోట్ల వరకు పలికిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఫలితంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం ఏకంగా నాలుగు రెట్లు పెరిగింది.

# హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం..

- మైలార్ దేవ్ పల్లెలో మరో అగ్నిప్రమాదం
- మూడంతస్తుల భవనంలో చెలరేగిన మంటలు
- భవనంలో చిక్కుకున్న 53 మంది
- భవనం మెట్ల దగ్గరే భారీ అగ్నిప్రమాదం
- టెర్రస్ పైకి వెళ్లి ఆహాకారాలు చేసిన జనాలు
- సంఘటన స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజన్లు
- అందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన సిబ్బంది

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

హైదరాబాద్‌లోని మైలార్ దేవ్ పల్లెలో మరో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.. మూడంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భవనంలో 53 మంది చిక్కుకున్నారు. భవనం నుంచి బయటికి వెళ్లేందుకు ఉన్న మెట్ల దగ్గరే భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనంలోని వాళ్లంతా.. టెర్రస్ పైకి వెళ్లి ఆహాకారాలు చేశారు. సంఘటన స్థలానికి మూడు ఫైర్ ఇంజన్లు చేరుకున్నాయి. లాడర్స్ ద్వారా టెర్రస్ పైన ఉన్న వాళ్ళని కిందికి దించారు. రెండవ అంతస్తు లో ఉన్న వాళ్ళందరిని మెట్ల ద్వారా కిందికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది మొత్తం 53 మందిని రక్షించారు. అందులో 20 మంది చిన్న పిల్లలు ఉన్నారు. సకాలంలో భవనం వద్ద చేరి మంటలార్పడంతో 53 మంది ప్రాణాలతో బయటపడ్డారు.

కాగా.. హైదరాబాద్‌లోని పాతబస్తీ మీర్‌చౌక్‌లో ఈరోజు ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 17 మంది దుర్మరణం చెందారు. గుల్జార్‌హౌస్ సమీపంలోని ఒక భవనంలో ఆదివారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మొత్తం నాలుగు కుంటుంబాల సభ్యులు మంటల్లో చిక్కుకున్నారు. భవనంలో మొత్తం 30 మంది సభ్యులు ఉండగా.. అందులో రెస్క్యూ సిబ్బంది 10 మందిని కాపాడారు. మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో 10 మంది స్పృహ తప్పి అక్కడే పడిపోయారు.

# అగ్ని ప్రమాదంపై హరీష్ రావు ఆవేదన

- పాత బస్తీలో గుల్జార్ హౌస్ సమీపంలో అగ్నిప్రమాదం
- అత్యంత బాధాకరమన్న హరీష్ రావు
- రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

హైదరాబాద్‌లోని పాత బస్తీలో గుల్జార్ హౌస్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగి 17 మంది మృతి చెందటం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. తాజాగా విడుదల చేసి ప్రెస్ నోట్‌లో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాద ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో దారుణంగా విఫలమవుతున్నదని మాజీ మంత్రి పేర్కొన్నారు.

వేసవికాలంలో అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు వ్యూహం అనుసరించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని హరీష్ రావు విమర్శించారు. ప్రభుత్వ అలసత్వానికి ఏ పాపం ఎరుగని సామాన్యులు సమిధలవుతున్నారని.. ఎంతో మంది క్షతగాత్రులు అవుతున్నారన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి వెంటనే అగ్నిమాపక శాఖ సన్నద్ధతపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మందు బాబులకు బిగ్ షాక్..

- దుకాణాలకు సర్క్యులర్లు పంపిన ఎక్సైజ్ శాఖ
- 180 ml(క్వార్టర్) బాటిల్ పై10 రూపాయలు
- ఆఫ్ బాటిల్ కి రూ.20, ఫుల్ బాటిల్ పై రూ. 40 పెంపు
- అధికారికంగా ప్రకటించని ఎక్సైజ్ శాఖ

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

తెలంగాణలో మందుబాబులకు షాక్ అనే చెప్పొచ్చు. ఇటీవలే బీర్ల ధరలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు ఇతర మద్యం ధరలను కూడా పెంచడానికి సిద్ధమైంది. తెలంగాణలో మద్యం పై సెస్ ను ఎక్సైజ్ శాఖ సవరించింది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ ను మళ్ళీ పునరుద్ధరించింది. 2020లో అప్పటి ప్రభుత్వం తెలంగాణ స్పెషల్ ఎక్సైజ్ సెస్ ను ప్రవేశపెట్టింది. పలు కారణాలతో 2023లో ఎక్సైజ్ శాఖ ఎస్ఈఎస్ ను తీసివేసింది. ఇప్పుడు మళ్లీ స్పెషల్ ఎక్సైజ్ సెస్ ను ప్రవేశపెట్టి.. కొన్ని రకాల మద్యం బాటిల్స్ పై సెస్ పెంచింది. బీర్లపై, ఛీప్ లిక్కర్ పై, రెడీ టూ డ్రింక్ (బ్రీజర్ లాంటి పానీయాలు) పై ఎస్ఈఎస్ ను సవరించలేదని.. వాటిపై పాత పన్నులు యథావిధిగా ఉంటాయని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.

తాజాగా.. తెలంగాణలో మద్యం ధరలు పెంచుతున్నట్లు దుకాణాలకు ఎక్సైజ్ శాఖ సర్క్యులర్లు పంపింది.180 ml(క్వార్టర్) బాటిల్ పై10 రూపాయలు, ఆఫ్ బాటిల్ కి 20 రూపాయలు, ఫుల్ బాటిల్ పై 40 రూపాయలు పెంచుతున్నట్లు మద్యం దుకాణాలకు జారీ చేసిన సర్క్యులర్లలో పేర్కొంది. దీంతో మద్యం ప్రియుల్లో ఆందోళన నెలకొంది.

# అసలైన కారణాలు ఏంటి? అగ్నిప్రమాదంపై విచారణకు సీఎం ఆదేశాలు..

**మొదటిపేజీ తరువాయి**

ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అగ్నిమాపక శాఖ, పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక చర్యలను వేగవంతం చేయటంతో పాటు బాధితులకు మెరుగైన వైద్య సాయం అందించేందుకు అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లాలని సీఎం ఆదేశించారు. సంఘటన స్థలానికి వెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఐజీ నాగిరెడ్డిని ఫోన్ లో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు.

అక్కడున్న బాధిత కుటుంబీకులతో ముఖ్యమంత్రి నేరుగా ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వం తరపున తప్పకుండా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించటంతో భారీ ప్రాణనష్టం తప్పిందని, అగ్నిమాపక సిబ్బంది దాదాపు 40 మందిని ప్రాణాపాయ స్థితి నుంచి సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారని ముఖ్యమంత్రి అన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఫైర్ టీమ్ తమ శక్తి యుక్తులు ప్రదర్శించిందన్నారు.

# అగ్నిప్రమద ఘటనపై కేటీఆర్ దిగ్భ్రాంతి..

- హైదరాబాద్ అగ్ని ప్రమాదంపై స్పందించిన కేటీఆర్
- ఈ విషాద ఘటన హృదయవిదారకంగా ఉందన్న కేటీఆర్
- బాధిత కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం
- గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థన

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

హైదరాబాద్ అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఓల్డ్ సిటీలోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటన వివరాలు తెలిసి అత్యంత షాక్‌కు, బాధకు గురయ్యానన్నారు. ఈ విషాద ఘటన హృదయవిదారకంగా ఉందని.. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం తెలియజేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ అగ్నిప్రమాదం త్వరగా అదుపులోకి రావాలని ఆశిస్తూ, ప్రార్థిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని క్షతగాత్రులకు మెరుగైన ఉచిత చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ అగ్నిప్రమాదం నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ కీలక ఆదేశాలిచ్చారు. పార్టీ శ్రేణులు ఈ సంక్షోభ సమయంలో అవసరమైన ఏ సహాయానికైనా అందుబాటులో ఉంటారన్నారు.. ఈ ఘటనలో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి పనిచేస్తారని చెప్పారు. స్థానిక బీఆర్ఎస్ నేతలకు ప్రమాద స్థలం వద్ద సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ఈ అగ్నిప్రమాదానికి కారణాలను లోతుగా విచారించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు తగిన నష్ట పరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓల్డ్ సిటీతో పాటు హైదరాబాద్ నగరంలో అగ్ని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, అగ్నిమాపక శాఖ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ విషాద సమయంలో హైదరాబాద్ ప్రజలందరూ ఐక్యంగా నిలిచి, బాధితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# మీర్ చౌక్ అగ్నిప్రమాదంపై మోదీ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50 వేల సాయం
- ప్రమాదంలో 17కు చేరిన మృతుల సంఖ్య

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం) :**

హైదరాబాద్ చార్మినార్ పరిధిలోని మీర్ చౌక్‌లో చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ప్రమాదంలో మరణించిన ప్రతి ఒక్కరికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రధాన్ మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకోగా, మంటల ప్రభావంతో ముగ్గురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు.

ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మరిన్ని ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య 17కి చేరుకుంది. ఇంకా మరికొంతమంది పరిస్థితి విషమంగా ఉండడంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశముందని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో నలుగురు వృద్ధులు (60 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు) , ఐదుగురు 30 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఒకేసారి అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటన నేపథ్యంలో నగరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# దేవస్థానం భూములే 'మురళీధరుడి' టార్గెట్!

- సర్వే నెం.270లో యథేచ్ఛగా 'ఆక్రమ నిర్మాణాలు'
- మామూళ్ల మత్తులో దేవస్థానం అధికారులు!
- కొత్త ఇ.ఓ. గారు ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి...

**ఆరిలోవ,మే 18( ప్రజాక్షేత్రం):**

విశాఖ తూర్పు నియోజక వర్గం,సింహాచలంట దేవస్థానం సర్వే నెం.270లో అక్రమ కట్టడాలకు అంతు పొంతూ ఉండడం లేదు.ఇక్కడి చిన గదిలి క్యూ వన్ ఆస్పత్రి ఎదురుగా గల కొండమీద ఒకటి కాదు రెండు కాదు మొత్తం ఎన్నో అక్రమ నిర్మాణాలు దేవస్థానం భూముల్లో సర్వే నెంబర్లు మార్చి రిజిస్ట్రేషన్లు చేసి ప్లాట్లను కోనుగోలు చేస్తున్నా పట్టించుకునే నాథుథే కరువయ్యారని సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. సింహాచలం దేవస్థానం భూముల్లో అక్రమ నిర్మాణాలు కట్టే ఘనుడు ఒకడు ఉన్నాడు. ఇతని గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. గార్డు నుంచి ఈవోదాక మెప్పించే మురళీధరుడు ఈ ఘనుడు. ఇన్ని జరుగుతున్న చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ వైఖరి సర్వత్ర విమర్శలకు తావిస్తుంది. ఇంత జరుగుతూ ఉంటే దేవాదాయ శాఖ సిబ్బంది, అధికారులకు కనీసం సూది గుచ్చి నట్టు కూడా లేదు. ఎందుకంటే ఎవరికి అందవలసినది వారికి అందుతుందనే అనే మాట గట్టిగా వినిపిస్తుంది.అందుకు మొన్న జరిగిన చందనోత్సవంలో జరిగినదే. నిదర్శనం. దేవాదాయ శాఖ భూమికి రక్షణ కల్పించండి... విలేకరి మునుగు లో బిల్డర్ రెచ్చిపోతున్నవైనం! ఔరా అనిపిస్తుంది. ఎన్ని వార్తా చెబితే అంత ఇస్తే చాలు మీ బిల్డింగ్ అక్రమ పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ మీకెందుకు భయం నిర్మాణం పూర్తి అవుతుంది అంటూ అభయం నేను చూసుకుంటా అంటూ బిల్డర్ మురళీధరుడు ఇస్తాడు ఈ బిల్డర్. అంతేనా మాటలతో కూడా చేస్తున్న లీలలు అంతా ఇంతా కాదు! దేవాదాయ మూటలు కట్టి ఎవరు ఎవరికి ఎంత ఇవ్వాలో శాఖ గార్డులను,దేవస్థానం సూపరింటెండటెంట్,అంత ఇచ్చి పని చేయించే పనిమంతుడు ఈ ఈవోలను మేనేజ్ చేస్తూ ఈ బిల్డర్ దేవస్థానం స్థలాల్లో మురళీధరుడు! మరి ఈ బిల్డర్ పాపం ఎప్పుడు



నిర్మాణాలకు అనుమతులు లేకపోయినా జి2 పండుతుంది అని స్థానికులు కోటి కళ్ళతో నిర్మాణాలను నిర్మించడం వెనుక అంతర్యం ఏమిటో ఎదురు చూస్తున్నారు. దేవస్థానం ఈవో గా దేవస్థానం అధికారులకే తెలియాలి.ఈ భూములకి నియమితుయిన దేవాదాయశాఖ డిప్యూటీ పట్టాలు ఉండవు కానీ దొంగ పట్టాలతో రిజిస్ట్రేషన్ కమిషనర్ సుజాత స్పందించి ఆక్రమణదారులు కూడా ఎంచక్కా చేసుకోవచ్చు. మొత్తం నేను మీద కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు చూసుకుంటా మీకెందుకు బెంగ అంటూ తను ఎంత కోరుతున్నారు.

## హైదరాబాద్‌లో పేలుళ్లకు ప్లాన్..

- హైదరాబాద్ లో పేలుళ్ల కుట్ర భగ్నం
- ఏపీ, తెలంగాణ పోలీసుల జాయింట్ ఆపరేషన్
- హైదరాబాద్ లో పేలుళ్లకు ప్లాన్ చేసిన వ్యక్తులు అరెస్ట్



**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్‌లో పేలుళ్లు సృష్టించడానికి ఉగ్రవాదులు చేసిన కుట్రను ఎన్ ఐఏ అధికారులు ఛేదించారు. విజయనగరం, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేశారు. వీరి నుంచి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదులు పహల్గామ్‌లో సృష్టించిన నరమేధానికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఇందులో భాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ తోపాటు పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను మన వైమానిక దళాలు ధ్వంసం చేశాయి. దీంట్లో జైష్ ఏ మహ్మద్ గ్రూపునకు చెందిన మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ అజర్ మసూద్ కుటుంబ సభ్యులు పదిమందితోపాటు సన్నిహితులు చనిపోయారు. ఈ నేపథ్యంలో భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటామంటూ అజర్ మసూద్ ప్రకటన చేసినట్టుగా వార్తలొచ్చాయి. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్రాల నిఘా బృందాలతోపాటు ఎన్ఐఏ అధికారులు అప్రమత్తమయ్యారు. స్లీపర్ సెల్స్‌గా పని చేస్తున్నవారు, గతంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడి పట్టుబడిన వారు, సన్నిహితులపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో విజయనగరానికి చెందిన సిరాజ్ ఉల్ రహమాన్, హైదరాబాద్ బోయిగూడ నివాసి సమీర్‌తో కలిసి రాష్ట్ర రాజధానిలో పేలుళ్లు జరపటానికి కుట్రలు చేస్తున్నట్టుగా ఎన్ఐఏ అధికారులకు తెలిసింది. దాంతో అటు విజయనగరం, ఇటు తెలంగాణ ఇంటెలిజెన్స్ వర్గాలను ఎన్ఐఏ అధికారులు అప్రమత్తం చేశారు. దాంతో రంగంలోకి దిగిన పోలీసులు సిరాజ్ ఉల్ రమమాన్, సమీర్‌లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఐసిస్ అనుబంధ సంస్థ అల్ హింద్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌కు చెందిన హ్యాండ్లర్ల నుంచి వచ్చిన ఆదేశాలతో స్లీపర్ సెల్స్‌గా ఉన్న ఈ ఇద్దరు పేలుళ్ల కుట్ర చేసినట్టుగా వెల్లడైంది. ఈ క్రమంలో సిరాజ్ ఉల్ రహమాన్ ఇంటి నుంచి బాంబులు తయారు చేయడానికి ఉపయోగించే అమ్మోనియం నైట్రేట్, సల్ఫర్, అల్యూమినియం పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు.



## మినీ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా,మే 18 (ప్రజాక్షేత్రం):**

లింగపాలెం మండలం,లింగపాలెం గ్రామంలో ఏం ఆర్ ఆర్ వే బ్రిడ్జి ఎదురుగ ఉన్న గ్రౌండ్ నందు శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ సారద్యం లో నిర్వహించు మినీ మహానాడు ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి శాసన సభ్యులు పరిశీలించారు.ఈ మినీ మహానాడు కు అన్నీ పట్టణ /మండలంలో ఉన్నా ప్రజలందరూ వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని శాసన సభ్యులు కోరారు.

## పహల్గాం హత్యలు, ఆపరేషన్ సింధూర్ పై సమగ్ర విచారణ జరపాలి

**యుద్ధం వద్దు -శాంతి కావాలంటూ సిపిఐ (ఎంఎల్)-న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సభ.**



**అల్లిపురం,మే 18(ప్రజాక్షేత్రం):**కాశ్మీర్ లోని పహల్గాం హత్యలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు ప్రజలు చెప్పాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.ప్రసాద్ డిమాండ్ చేశారు. నగరంలోని అల్లిపురంలో గల నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆదివారం ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో సభను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యుద్ధం వద్దు,శాంతి కావాలనీ, అపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ పై జరుగుతున్న యుద్ధాన్ని అర్థాంతరంగా ముగించడానికి రహస్య కారణాలేంటో ప్రజలకు చెప్పాలని పేర్కొన్నారు.రెండు దేశాల మధ్య యుద్ధ రీతిలో దాడులు నేపథ్యంలో వాటిని నిలిపి వేయాలనుకున్నడు కనీసం మంత్రివర్గ సమావేశంలో కూడా చర్చించ లేదన్నారు.పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. నాటి జవహర్ లాల్ నుండి మన్మోహన్ సింగ్ వరకు ఇలా జరగలేదన్నారు.దాడులకు ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ దానికి ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు లేరని ప్రశ్నించారు.కేవలం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో ఇలాంటి నిర్ణయానికి వచ్చారంటే అమెరికాకు భారత దేశం లొంగుబాటుగా ఉందన్నారు.పహల్గాం దాడులు ఎందుకు జరిగాయో, ఎవరు చేశారు,వారిని ఎందుకు పట్టుకోలేకపోయారు, అనేదానిపై ఇప్పటికి దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు.పాకిస్తాన్ బోర్డర్ నుండి 180 కిలోమీటర్లు దూరంలో పహల్గం యాత్రికులపై దాడి జరిగిందని క్షణాల్లో వ్యక్తులు అక్కడ నుండి మాయావటం సాధ్యం కాదని,పర్యాటకు లు ఎక్కువగా సందర్శించే ప్రాంతంలో నిఘా వ్యవస్థ,సీసీ కెమెరాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. అంతకుముందే ఇంటిలిజెన్స్ హెచ్చరికలను ఎందుకు పట్టించుకోలేదన్నారు.ప్రపంచ దేశాల్లో ఎక్కడ ఉగ్ర దాడులు జరిగినా ఏ మతం వాళ్ళు,ఏ సంప్రదాయ పాటిస్తున్నారు,అనే విషయాలు చూసి దాడి చేసిన సందర్భాలు లేవని తెలిపారు. పహల్గాంలో మాత్రం అలా జరిగిందంటూ ముస్లింలకు వ్యతిరేకంగా దుష్ప్రచారం కొనసాగించారని పేర్కొన్నారు. నిజానికి దేశంలోగతంలో ఉగ్ర దాడుల్లో చనిపోయిన వారిలో ముస్లింలే ఎక్కువన్నారు. బీహార్ లో,ఆ తర్వాత పశ్చిమ బెంగాల్,ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు రాబోతున్నాయి కాబట్టి రాజకీయ లబ్ధి పొందడం కోసమే ఇలాంటి చర్యలకు మోడీ ప్రభుత్వం పూనుకుందని తెలిపారు. కాశ్మీర్ ప్రాంతాన్ని అంబానీ,ఆదానీలకు కట్టపెట్టే చర్యలకు కేంద్రం పూనుకుందన్నారు. మావోయిస్టుల నుండి విముక్తి పేరుతో ఆపరేషన్ కగార్ ను ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధాన్ని ప్రకటించిందని పేర్కొన్నారు.మావోయిస్టులు సైతం కాల్పుల విరమణకు,చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నా ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు.అటవీ ప్రాంతంలోని 9 కోట్ల ఎకరాలలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టె అంతర్గత ఒప్పందం ఆపరేషన్ కగార్ వెనుక ఉందని పేర్కొన్నారు. దిగుమతి వస్తువులపై టాక్స్ లేని విధానాన్ని తీసుకొచ్చి మన ఆర్థిక వ్యవస్థను ట్రంప్ నాశనం చేయటానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.సభకు అధ్యక్షత వహించిన సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ విశాఖపట్నం, విజయనగరం కమిటీ కార్యదర్శి ఎమ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వం దేశాన్ని తాకట్టు పెడుతుంటే రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేట్లకు వత్తాసు పలుకుతూ సంపదను దోచిపెట్టే చర్యలకు పూనుకుంటున్నారు. దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని పేదరికం, నిరుద్యోగం, సామాజిక సమస్యలను పక్కదారి పట్టించడానికి ఈ యుద్ధాన్ని దేశ ప్రజలపై రుద్దారన్నారు.పార్టీ మరొక నాయకుడు యు.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుద్ధాన్ని వ్యతిరేకించిన వారిని దేశ ద్రోహులుగా చూడటం సరికాదన్నారు.యుద్ధం ఎందుకు ఆగిపోయిందో ఇప్పటివరకు కేంద్రం చెప్పలేదని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి వర్గాలు ఏ రోజూ యుద్ధంలో పాల్గొనడానికి ముందుకు రాలేదని చెప్పారు. సైన్యంలో వారి పాత్ర ఎంతని ప్రశ్నించారు.జాతీయ ఉద్యమంలో కూడా వారి పాత్ర శూన్యమని చెప్పారు. జాతీయ ఉద్యమంలో వేలాదిమంది ముస్లింలు దేశం కోసం ప్రాణం ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధి వై. కొండయ్య ,పి వో డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. లక్ష్మి,సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## మణికంఠకు జీవీఎంసీ మద్దతు

**విశాఖపట్నం,మే 18( ప్రజాక్షేత్రం):**జోన్ 2 పరిధిలో ఉన్న రవీంద్ర నగర్ లో బిల్డర్ మణికంఠ నిర్మిస్తున్న భవనం జీవీఎంసీ నిబంధనలకు విరుద్ధంగా స్తున్నట్లుగా తెలిసింది. జీవీఎంసీ నుంచి అనుమతులు తీసుకోకుండా అదనంగా మరో అంతస్తు నిర్మిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన స్థానిక సచివాలయం జోనల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులు పట్టించుకోవడం లేదు. మణికంఠ బిల్డర్ చేసే అక్రమాలకు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తమ వంతు సహకారం అందిస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా అదనపు అంతస్తులు నిర్మించడం, సెట్ బ్యాక్ లు లేకుండా అపార్ట్మెంట్ నిర్మించడం పరిపాటిగా మారింది. జీవీఎంసీ ఆదాయానికి ఉద్యోగులే అడ్డంకిగా మారుతున్నారు. బిల్డరు ఇచ్చే పర్సంటేజీలు తీసుకుని అనుమతులు తీసు కోకుండా.అంతస్తులు నిర్మిస్తున్న వదిలస్తున్నారు. అంతేకాకుండా సలహాలు సూచనలు కూడా. పారేస్తున్నారు. బిల్డర్ మణికంఠ అనుమతి తీసుకోకుండా మరో అంతస్తు నిర్మిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానికంగా ఉన్న సచివాలయం సిబ్బంది కూడా ఈ విషయంలో నోరు మెదపకపోవడం విశేషం. జోన్ 2 పరిధిలో ఉన్న రవీంద్ర నగర్ లో నిర్మాణంలో ఉన్న ఓ భవనంపై మరో అంతస్తు జీవీఎంసీ అనుమతి తీసుకోకుండా నిర్మిస్తున్నారు. ఈ బిల్డింగ్ నిర్మిస్తున్న బిల్డర్ మణికంఠతో స్థానిక సచివాలయం జోనల్ కార్యాలయం సిబ్బంది చేతులు కలిపినట్లుగా తెలుస్తోంది. బిల్డర్ నుంచి ఇప్పటికే కొంత మొత్తం వీరు తీసుకుని పంచుకున్నట్లుగా కూడా తెలిసింది. అందువలన దీనిపై స్థాని కంగా కొంతమంది సచివాలయం సిబ్బందికి సమాచారం అందించిన వారి నుంచి ఆశించిన ఫలితం దక్కలేదు. సంబంధిత బిల్డర్ తో సచి వాలయం ప్లానింగ్ సెక్రటరీ కుమ్మక్కైనట్లుగా తెలుస్తోంది. జోనల్ కార్యాలయం సంబంధించి టి పి ఓ కూడా ఈ వ్యవహారంలో తన చేతివాటాన్ని ప్రదర్శించి నట్లుగా ఆరోపణలు వస్తు న్నాయి. అనుమతి తీసుకోకుండా మరో అంతస్తు నిర్మించడం జీవీఎంసీ నిబందనలకు పూర్తిగా విరుద్ధం టిడిఆర్ కట్టకుండా ఇలా నిర్మించడం ద్వారా లక్షల రూపాయలు సంబంధిత బిల్డర్ ఆర్జిస్తున్నారు. అందులో కొంత సిబ్బందికి పడేస్తే మిగిలినదంతా లాభమే. అందువలన అనుమతులు తీసుకోకుండా అదనపు అంతస్తులు నిర్మిం చడం పరిపాటిగా మారింది. బిల్డర్ మణికంఠ కడుతున్న ఈ బిల్డింగ్ వ్యవహారంపై టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక కోరుతున్నారు.

## ఏపీ శాసన మండలి మాజీ స్పీకర్ ని ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుందర్

**విశాఖపట్నం,మే 18( ప్రజాక్షేత్రం ):** అధికార,అనధికార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నగరానికి విచ్చేసి తిరుగు ప్రయాణమైన ఏపీ శాసన మండలి మాజీ స్పీకర్,ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ ను స్థానిక రైల్వే స్టేషన్ వద్దసీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుందరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ నెల 11న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎంఏ షరీఫ్ చే హేమసుందర్ మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ స్మారక పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నగర పర్యటనకు విచ్చేసి తిరుగు ప్రయాణమైన ఎంఏ షరీఫ్ ను స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఏపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు నేతృత్వంలో డా.నేమాల హేమసుందరరావు మర్యాద పూర్వకంగా కలుసుకొని సాదర వీడ్కోలు పలికారు. ఎంఏ షరీఫ్ వెంట నగరానికి చెందిన టీడీపీ మైనార్టీ విభాగం సీనియర్ నేత చిన్న రెహమాన్,ఇతర ముస్లిం పెద్దలు ఉన్నారు.



## నల్లి ధర్మారావుకు ఆచార్య చందు సుబ్బారావు సాహితీ పురస్కారం

**భారత్ లాంటి సంక్లిష్టమైన దేశంలో పుట్టడం అదృష్టం.**
**పూర్వ వైస్ ఛాన్సలర్ ముత్యాలనాయుడు.**

**విశాఖపట్నం,మే 18(ప్రజాక్షేత్రం):**భారతదేశం లాంటి సంక్లిష్టమైన దేశంలో పుట్టడం గర్వకారణమని, ప్రపంచంలో ఏ దేశం కూడా మనకు తీసిపోదని పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.ముత్యాల నాయుడు అన్నారు ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్ట్ ఏటా అందిస్తున్న సాహితీ పురస్కారం ఈ ఏడాది శ్రీకాకుళానికి చెందిన సీనియర్ జర్నలిస్టు,ప్రముఖ కవి, రచయిత నల్లి ధర్మారావుకు ప్రదానం చేశారు. ఆదివారం విశాఖ పౌర గ్రంథాలయంలో జరిగిన పురస్కార సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ మాజీ వీసీ ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు చేతుల మీదుగా నల్లి ధర్మారావుకు పురస్కారాన్ని అందజేశారు. అనంతరం ముత్యాల నాయుడు మాట్లాడుతూ మన పుట్టుకతో పాటు పుట్టడానికి గల జన్మ రహస్యాన్ని తెలుసుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడుతున్న వారిని గౌరవించడం చాలా గొప్ప విషయం అన్నారు.ఈ క్రమంలో నల్లి ధర్మారావుకు చందు సుబ్బారావు సాహితీ పురస్కారం ఇవ్వాలనే ఆలోచన గొప్పదన్నారు. పుట్టినందుకు జీవితం సాఫల్యం కావాలంటే ఇలాంటి కార్యక్రమాలు చేయడమేనన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన చందు ట్రస్ట్ చైర్మన్, యూపీఎస్సీ మాజీ సభ్యులు ఆచార్య కేయస్. చలం అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహితీ విలువల గూర్చి మాట్లాడుతూ దిగజారి పోతున్న తెలుగు భాష గూర్చి కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. తెలుగు భాష కళింగాంధ్ర లోనే పుట్టింది అన్నారు.ఈ ప్రాంతం వారు సంస్కృతిక వారసులని మన ఆస్తిత్వాన్ని చాటుకోవడంటే చరిత్ర తిరిగి రాయాల్సిన అవసరం ఉంది అన్నారు. సామాజిక న్యాయం కోసం సాహిత్య అభివృద్ధికి పాటుపడుతున్న నల్లి ధర్మారావుకు ఈ అవార్డు ఇవ్వడం సముచితమన్నారు. సాహితీ సమాజానికి నల్లి ధర్మారావు అవసరం ఉందన్నారు.గుర్రం జాషువా, చిలకమర్తి వారి రచనల్ని విశదీకరించారు.ఉత్తరాంధ్ర సాహితీ వైభవాన్ని ప్రస్తుతించారు.చందు సుబ్బారావు సాహిత్యాన్ని గుర్తు చేశారు. పురస్కార ప్రదాత ఆచార్య చందు సుబ్బారావు ప్రసంగిస్తూ సైన్స్ మానవాళికి వాస్తవాన్ని అందిస్తుందని ,సమాజ పురోగతికి దోహదపడుతున్నారు. సాహిత్యం,సైన్స్ మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించారు. భారతదేశ ఐకమత్యంలోని గొప్పతనాన్ని వివరించారు . ఈ దేశంలో పుట్టడమే అదృష్టమని చెప్పుకొచ్చారు. కార్ల్ మార్క్స్ మాటలు సమాజానికి ఏ విధంగా ఉపయోగ పడుతుందో చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే స్వేచ్ఛ సమానత్వం అని పేర్కొన్నారు. పురస్కార గ్రహీతను పరిచయం చేస్తూ ట్రస్ట్ కార్యదర్శి ఉప్పల అప్పలరాజు నల్లి ధర్మారావు రచనల్ని, సాహితీ కృషిని, ఆయన రచనలను సభకు పరిచయం చేశారు.నల్లి ధర్మారావు సాహితీ ప్రయాణాన్ని, జీవన గమనాన్ని వివరించారు. అతను గీతాలు చెతన్యవంతమైనవని,అతను ప్రజాకవి అని, రాటుదేలిన రచయిత అని చెప్పారు. చందు సుబ్బారావు సాహిత్యం గురించి ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ, తెలుగు భాషా ప్రగతిని వివరించారు.ఉత్తరాంధ్ర సాహిత్య వైభవాన్ని విశదీకరించారు.తెలుగు సాహిత్య విమర్శలో చందు సుబ్బారావుది ప్రత్యేక శైలి, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వారని కొనియాడారు. చందు సుబ్బారావు కు వచ్చిన అవార్డులు,అతని రచనల్ని గుర్తు చేశారు.60 విమర్శనా వ్యాసాలు రాశారని చెప్పారు. అతని విమర్శలో నిజాయితీ ఉంటుందని, సూటిగా చెప్పదలుచుకున్నది చెప్పేస్తారన్నారు .

### వెనుకబాటుతనం ఉన్న చోట తిరుగుబాటు ఉంటుంది

పురస్కార గ్రహీత నల్లి ధర్మారావు మాట్లాడుతూ చందుసుబ్బారావు హృదయాన్ని గెలవడం తన అదృష్టమన్నారు. తెలుగు భాషను ఇంకా భావజాలం సమస్య వెంటాడుతుందన్నారు. , దాని నుంచి బయట పడాల్సిన అవసరం ఉందని, సంస్కృతి ధ్వంసమవుతున్న తరుణంలో జాగ్రత్త పడాల్సిన అవసరం కూడా ఉందన్నారు. వెనుకబాటు తనము ఉన్న చోట, తిరుగుబాటు ఉంటుందన్నారు. నిజమైన చరిత్ర ఎవరూ మాట్లాడడం లేదన్నారు. ఉత్తరాంధ్ర నదులకు పవిత్రత లోపించడానికి కారణాలు తెలుసుకోవాలన్నారు. వాస్తవాలు అధ్యయనం చేయాలన్నారు. అందరూ సమానంగా ఉండాలనుకోవడమే మానవత్వన్నారు. ఆచార్య చలం తనకు స్ఫూర్తినిచ్చారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు.

'మసిపూసిన చెక్కిలిపై' అనే స్వీయ గేయాన్ని పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డివి సూర్యరావు చందు సుబ్బారావు రచనలు, చేసిన సాహిత్య విమర్శలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.హనుమంతరావు,పీపి రాజు,బసుపోతన,హరి వెంకటరమణ,గరిమ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లిలో మే 22 సాయంత్రం తిరంగా ర్యాలీ"



**అనకాపల్లి,మే 18(ప్రజాక్షేత్రం):** ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహించేందుకు నిర్ణయించిందని,ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించడానికి ముఖ్య కారణమైన భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం, ఇతర సాయుధ దళ విభాగాల ధైర్య సాహసాలను అభినందిస్తూ,ప్రాణత్యాగం చేసి అమరులైన సైనికుల గౌరవార్థం బిజెపి అనకాపల్లి జిల్లా యూనిట్ 22 మే 2025 అనకాపల్లి పట్టణంలో తిరంగ ర్యాలీ నిర్వహించనుందని పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేశ్ తెలిపారు.గురువారం మే 22 సాయంత్రం 5 గంటలకు ఈ ర్యాలీ అనకాపల్లి సన్ క్యాస్టల్ హోటల్ సెంటర్ నుంచి ప్రారంభమై నాలుగు రోడ్ల కూడలి వద్ద ముగుస్తుందని, అనకాపల్లి యువత, మహిళలు, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని తిరంగా ర్యాలీ ని విజయవంతం చేయాలని డాక్టర్ రమేష్ పిలుపునిచ్చరు.



## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన చిన్నకల్వల సీతారామచంద్రస్వామి ఆలయం

**ఆలయ భక్తమండలి సభ్యులు వంగపల్లి అనసూయ దేవి,సుగుణాకర్ రావు**

**సుల్తానాబాద్,మే 18,(ప్రజాక్షేత్రం):**నేటి నుంచి నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే చిన్నకల్వల సీతారామచంద్రస్వామి, సంకట విమోచన రామభక్త వీర హనుమాన్ ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామ రాజీవ్ రహదారి పక్కనే గల సంకట విమోచన రామభక్త హనుమాన్ ఆలయంలో ప్రతి యేటా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ ఆవరణమంతా చలువ పందిళ్లు,మామిడాకు తోరణాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు.ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజల కోసం, ప్రత్యేకంగా యోగశాలలు ఏర్పాటు చేశారు. భక్తులకు త్రాగునీటి వసతితో పాటు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ భక్తమండలి సభ్యులు వంగపల్లి సుగుణాకర్ రావు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమై, 22 వరకు వివిధ కార్యక్రమాలతో పాటు, హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామంతో పాటు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా అధ్యయన ఉత్సవ ఆరంభం, దివ్య ప్రబంధ పారాయణం, తీర్థ ప్రసాద గోష్టి,20న సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం, అఖండ దీపారాధన,21న సీతారామచంద్ర స్వామి పట్టాభిషేకం,హవనము, బలిహరణం,22న హనుమాన్ జయంతి సందర్భంగా అభిషేకం,ఆకుపూజ,పూర్ణాహుతి, చక్రస్నానం,పుష్పయాగం, వసంతోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆలయ నిర్వాహకులు వంగపల్లి సుగుణాకర్ రావు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు మా భక్తులందరికీ ప్రత్యేక పండుగని పేర్కొన్నారు.



## కారు డోర్ లాక్.. నలుగురు చిన్నారుల మృతి



**ప్రజాక్షేత్రం, వెబ్‌డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లాలో విషాదం నెలకొంది. కారు డోర్ లాక్ కావడంతో నలుగురు చిన్నారులు మృతి చెందారు. విజయనగరం జిల్లాలోని ద్వారంపూడి లో ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామంలో మహిళా మండల కార్యాలయం వద్ద ఆగి ఉన్న ఒక కారులో సరదాగా కూర్చునేందుకు వెళ్లి చిన్నారులు డోర్ వేసుకున్నారు. దీంతో కారు డోర్ లాక్ పడడంతో ఊపిరి ఆడక నలుగురు మృతి చెందారు. మంగి బుచ్చిబాబు, భవాని దంపతుల కుమారుడు ఉదయ్ (8), బుర్లు ఆనంద్ ఉమా దంపతుల ఇద్దరు కుమార్తెలు చారుమతి (8), చరిష్మా (6), కంది సురేష్ అరుణ దంపతుల కుమార్తె మనస్విని మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మరోవైపు చిత్తూరు జిల్లా కుప్పం మండలంలోని దేవరాజుపురంలో నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. ఆడుకోవడానికి వెళ్లిన గౌతమి(7), శాలిని(6), అశ్విన్(7) ప్రమాదవశాత్తు కుంటలో పడి మరణించారు. కారు ఓనర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డోర్ లాక్ చేసే ముందు లోపల ఎవరైనా ఉన్నారేమో చూడాలని, పార్క్ చేసిన సమయంలో తప్పనిసరిగా లాక్ చేయాలన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో పాక్ గూఢచారి అరెస్ట్

**సంగారెడ్డి మే 18(ప్రజాక్షేత్రం):**



పాకిస్థాన్‌తో సంబంధాలు పెట్టుకొని ఇండియా సెక్యూరిటీ సమాచారాన్ని పాక్ వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్న అసోంకు చెందిన 19 ఏళ్ల మోఫీజుల్ ఇస్లాంను ఆ రాష్ట్ర పోలీసులు సంగారెడ్డి జిల్లా, గొల్లపల్లిలో పట్టుకున్నారు. భారత్ పాకిస్తాన్‌కు యుద్ధం జరుగుతున్న సమయంలో ఇస్లాంను అరెస్ట్ చేసిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. అసోంకు చెందిన మోఫీజుల్ ఇస్లాం ఇండియా ఫోన్ నెంబర్‌లతో పాకిస్థానీలకు వాట్సాప్ అకౌంట్‌లు క్రియేట్ చేసేందుకు సహకరిస్తున్నాడనే సమాచారం ఆ రాష్ట్ర పోలీసులకు అందింది. అసోంలో ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు లేకుండానే సిమ్ కార్డులు అమ్మాడనే అభియోగంపై ఈనెల 14న గుజరాత్ మిలటరీ ఇంటెలిజెన్స్ అసోం పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే అసోం పోలీసులు ఆపరేషన్ ఘూస్ట్ సిమ్‌ను ప్రారంభించారు. ఈ నెల 16వ తేదీన గొల్లపల్లికి చేరుకొని మోఫీజుల్ ఇస్లాంను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. అసోంకు చెందిన ఇస్లాం నకిలీ సిమ్ కార్డులతో అకౌంట్‌లు సృష్టించి జాతి వ్యతిరేక కార్యక్రమాలు, సైబర్ నేరాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలతో ఆ రాష్ట్ర పోలీసులు విచారణ ప్రారంభించారు. ఇస్లాం అసోంలో మొబైల్ షాప్‌లో పనిచేసే సమయంలో గుర్తింపు కార్డులు లేకుండా పాకిస్థాన్ గూఢచారిగా ఆ దేశస్థులలకు నకిలీ సిమ్ కార్డులు అమ్మినట్లుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కొండాపూర్ సిఐ వెంకటేశంను వివరణ కోరగా.. ఇస్లాంను గొల్లపల్లిలో అసోం పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్లారని అన్నారు. అయితే, తమ వద్ద పూర్తి సమాచారం లేదని తెలిపారు.

# అదే తీరుతో వ్యవహరిస్తున్న రాఘవేంద్ర ఉడిపి హోటల్

**దోషలో బొద్దింక... వినియోగదారుడికి వాంతులు విరోచనాలు**

**షాద్ నగర్ మే 18(ప్రజాక్షేత్రం):**గత కొంత కాలంగా షాద్ నగర్ బస్టాండ్ ఆవరణలో ఉన్న రాఘవేంద్ర ఉడిపి అపరిశుభ్రత, కీటకాలు వస్తున్నాయని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కానీ నేడు ఒక వినియోగదారుడు దోష ఆర్డర్ చేయగా సగం తిన్న తర్వాత దోశలో బొద్దింక ఉందని గమనించి వాంతింగ్ చేసుకున్నారు. దీంతో హోటల్ యజమాన్యాన్ని ప్రశ్నించగా పొంతన లేని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇడ్లీలో బొద్దింక వచ్చిందని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి.

**ఫుడ్ ఇన్స్పెక్టర్ల తనిఖీలపై నిర్లక్ష్యం ఎందుకు.?**

ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పటికీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంతవరకు ఏ విధమైన కఠినమైన చర్యలు తీసుకోకపోవడం ప్రజలలో ఆగ్రహాన్ని పెంచింది. హోటల్ యజమానులు తమ తప్పును అంగీకరించకుండా, వినియోగదారుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది ఆరోగ్య ప్రమాదాలను మరింత పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లపై ఉక్కుపాదం మోపాలని వినియోగదారులు కోరుతున్నారు. ఇలాంటి పునరుత్వం కాకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.





## ప్రాణం మీదికి వస్తే గాని స్పందించరా?

- **నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మల్దకల్ మండల విద్యుత్ ఏఇ,బిజ్వారం లైన్ మెన్**
- **బిజ్వారం ఎస్సీ కాలనీలో కిందకు - వేలాడుతున్న విద్యుత్ తీగలు**

**బిజ్వారం,మే 18(ప్రజాక్షేత్రం):**జోగులాంబ గద్వాల జిల్లా,మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం ఎస్సీ కాలనీ ఏడవ వార్డులో గత వార క్రితం కురిసిన భారీ గాలివాన వర్షాల కారణంగా రెండు విద్యుత్ స్తంభాల నుండి ఇళ్ల మధ్యలో విద్యుత్ వైర్లు క్రిందకు వేలాడబడ్డాయి.ఈ సమస్యను పరిష్కరించాలని మల్దకల్ మండల ఏఈ దగ్గరికి చెప్పడానికి వెళ్లిన సమయంలో ఏఈ సమస్యను వినకుండానే,అక్కడే ఉన్న మీ లైన్ మెన్ కు చెప్పుకోండి అంటూ ఘాట్ గా సమాధానం ఇచ్చారు.మళ్లీ ఇదే సమస్యపై బిజ్వారం లైన్ మెన్ కు చెప్పిన సమయంలో ఆయన కూడా పరిష్కరిస్తామని వారం రోజుల క్రితం హామీ ఇచ్చి నేటికీ పరిష్కరించకపోవడంతో కాలనీవాసులు మల్దకల్ ఏఇ, బిజ్వారం లైన్ మెన్ పనితీరు పట్ల మండిపడుతూ ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో క్రిందకు వేలాడుతున్న విద్యుత్ తీగల వల్ల జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మల్దకల్ విద్యుత్ ఏఈ ,బిజ్వారం లైన్ మెన్ పనితీరు పట్ల జిల్లా ఎస్ఇ వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.



## ఛీ ఛీ నడిరోడ్డుపై అవేం పనులు... వీడియో వైరల్

అమరావతి మే 18(ప్రజాక్షేత్రం): మద్యం మత్తులో ఓ జంట నడి రోడ్డు మీద అసభ్యంగా ప్రవర్తించింది. ఈ సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా విజయవాడలో జరిగింది. విజయవాడలోని ఎన్ఎచ్ 16 రహదారిలోని రామలింగేశ్వర నగర్ ఫ్లైఓవర్ పై ఓ యువకుడు బైక్ పై యువతి ముందు కూర్చొ పెట్టుకొని డ్రైవ్ చేశాడు. బైక్ పై ఇద్దరు ఎదురెదురుగా కూర్చొని అసభ్యంగా ప్రవర్తించారు. యువతి పెట్రోల్ ట్యాంక్ పై కూర్చుని సదరు యువకుడిని కౌగిలించుకుని ముద్దుల వర్షం కురిపించడంతో పాటు రొమాన్స్ చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. యువతి, యువకుడిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేశారు. రోడ్లపై యువతి యువకులు శృతి మించి ప్రవర్తించడం మంచిది కాదని స్థానికులు హితువు పలికారు. వాళ్లకు లేని సిగ్గు మనకెందుకు, బ్లర్ ఎందుకు చేశారని, వాళ్ల గొప్పతనం తల్లిదండ్రులకు చేరే వరకు షేర్ చేయాలని వెన్నెల్లో ఆడపిల్ల అనే నెటిజన్ కామెంట్ చేశారు. ఇలాంటి వీడియోలు పెట్టి మద్యం ప్రియుల కడుపులు కొట్టకండని వాళ్లు మంచిగా ఉంటేనే ఏపి ఆరోగ్యం బాగుంటుందని, ఇలాంటివి పోస్టు చేయకండని జగన్ అనే నెటిజన్ కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి జనార్దన్ రెడ్డి


**వలిగొండ,మే 18(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం గురునాథ్ పల్లి, శ్రీదేవి ఫంక్షన్ హాల్ లో తోట హారిక వివాహానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ చిట్టి జనార్దన్ రెడ్డి హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో తోట రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచి జినుకల దానయ్య,వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, తదితరులు పాల్గొని వరువదులను ఆశీర్వదించారు.



## జూన్ 1 నుంచి థియేటర్స్ బంద్

**కీలక నిర్ణయం తీసుకున్న తెలుగు రాష్ట్రాల ఎగ్జిబిటర్లు**

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం):** తెలుగు రాష్ట్రాల ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1వ తేదీ నుంచి సినిమా థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ, ఆంధ్రా ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో నిర్మాతలకు లేఖ రాయాలని ఎగ్జిబిటర్లు తీర్మానం చేశారు. పర్సంటెజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని తీర్మానించారు. అద్దె ప్రాతిపాదికన సినిమాలను ప్రదర్శించలేమని తేల్చిచెప్పారు. సమావేశానికి దిల్ రాజు, సురేష్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. అయితే ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య ఎప్పటి నుంచో పర్సంటేజీల విషయంపై చర్చ జరుగుతోంది. అద్దెల రూపంలో సినిమాలను ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్స్ చెబుతున్నారు. కానీ పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్స్ వాదిస్తున్నారు. దీంతో ఈ విషయం నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా జరిగిన సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్న ఎగ్జిబిటర్లు, నిర్మాతలకు లేఖ రాయనున్నారు.





## దుర్గా మాత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**వలిగొండ,మే 18(ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ కనక దుర్గా మాత మందిరంలో గ్రామ దేవతల ఉత్సవాల సందర్భముగా ఆదివారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్,శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి,బొల్ల శ్రీనివాస్, బాతరాజు బాల్ నర్సింహ, బద్దం సంజీవ రెడ్డి,పలుసం సతీష్,సత్తి రెడ్డి,ఎల్లయ్య, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.




## జై బోలో రామభక్త వీర హనుమాన్ కీ... జై..!

**సుల్తానాబాద్ లో ఘనంగా హనుమాన్ శోభయాత్ర**

**సుల్తానాబాద్,మే 18,(ప్రజాక్షేత్రం):**

జై బోలో రామభక్త వీర హనుమాన్ కీ... జై అనే రామనామ స్మరాలతో సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ మాల దీక్ష పరులు ఆదివారం సాయంత్రం పట్టణంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ శోభయాత్రను శివాలయం నుండి ప్రారంభించి పట్టణంలోని పురవీధుల గుండా హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో శోభయాత్రను నిర్వహించారు. శోభయాత్రలో హనుమాన్ ఉత్సవమూర్తి విగ్రహంతో పాటు,మంగళ హారతులు, హనుమాన్ కాషాయ జెండాలు,డీజే మరియు డప్పు చప్పులతో సుల్తానాబాద్ పట్టణమంతా హనుమాన్ శోభయాత్రను వైభవంగా నిర్వహించారు.ఈ శోభాయాత్రలో భక్తులు, హనుమాన్ మాల దీక్షపరులు,హిందూ బాంధవులు,మహిళలు మంగళ హారతులతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ,మే 18(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలంఆరూరు వాస్తవ్యుల వివాహానికి హాజరైవలిగొండ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,వలిగొండమార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్లా నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్,వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి,అరూరు యాదవ సంఘం అధ్యక్షులు మాజీ మత్స్యగిరిగుట్ట డైరెక్టర్ కసిర బోయిన లింగయ్య, మాజీ ప్రైమరీ స్కూల్ చైర్మన్ ఆవు లఅంజయ్య,, యూత్ కాంగ్రెస్ నాయకులు కసిర బోయిన మచ్చ గిరి,గడ్డల మల్లేశం, దామర అంజయ్య, కసిర బోయిన నరసింహ, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## సుల్తానాబాద్ వాకర్స్అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక..!

**వాకర్స్ అధ్యక్షునిగా అయిల రమేష్, కార్యదర్శులుగా మంద శ్రీనివాస్ గౌడ్**

**సుల్తానాబాద్,మే 18(ప్రజాక్షేత్రం):**సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అయిల రమేష్,రెండవసారి ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీనివాస్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.ఎన్నికల అధికారిగా ఏ.రాజేంద్రప్రసాద్ వ్యవహరించారు.వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అయిల రమేష్,ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు అమ్మిని శెట్టి రాజలింగు, బైరగోని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చొప్పరి సుమన్,కందునూరి కుమార్ ఎలగందుల మల్లేశం,పల్ల సురేష్,ఎనగందుల ఎల్లయ్య, కోశాధికారి సుంక వేణు, సహాయ కార్యదర్శిగా పల్ల శ్రీనివాస్,ఎలిగేటి రమేష్ కొలిపాక రవీందర్,ఉల్లంగుల శ్రీనివాస్,ప్రచార కార్యదర్శిగా కామని శ్రీకాంత్ ముఖ్య సలహాదారులు ఎం రాజేంద్రప్రసాద్,కొమరవెల్లి భాస్కర్,సుగుణాకర్,లీగల్ అడ్వైజర్ గా కోడెం అజయ్, సర్వోత్తమ్ రెడ్డి, సత్యనారాయణ,కోచ్ గా అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు.







## మిస్టర్ చాయ్ డ్యూడ్ ఫ్రాంచైస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

**శంకర్‌పల్లి మే 18(ప్రజాక్షేత్రం):**యువత స్వయం ఉపాధిలో రాణించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కోరారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ లోని చేవెళ్ల రోడ్ లో ఆదివారం మిస్టర్ ఛాయ్ డ్యూడ్ ఫ్రాంఛైస్ ను ఆయన ప్రారంభించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలాన్ని వృధా చేసుకోకుండా ఎవరి అభిరుచి మేరకు వారు, ఎవరి శక్తి సామర్థ్యాల మేరకు, వారు వారికి ఇష్టమైన స్వయం ఉపాధిని చేపట్టి, వారితోపాటు ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. మిస్టర్ డ్యూడ్ చాయ్ ఫ్రాంఛైస్ నీ స్వయం ఉపాధిగా ఎంచుకున్న ఓనర్స్ శేరి లతా లక్ష్మారెడ్డి, అరుణ సంజీవరెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి చిరకాల మిత్రుడు వారికి చేదోడు వాదోడుగా నిలచిన ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, చిన్న నరసింహులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, కోడి లింగం, మొగులయ్య, రాము పంతులు, దోబీపెట్ చంద్రయ్య, శకుంతల, ఏనుగు వినోద్ రెడ్డి, మాల బాలయ్య, మల్లెపూల శంకరయ్య, మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, సోమశంకర్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బీఎస్పీ సమన్వయకర్తగా ఆకాశ్ ఆనంద్

**న్యూఢిల్లీ మే 18(ప్రజాక్షేత్రం):**తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను పార్టీ జాతీయ సమన్వయకర్తగా నియమించినట్టు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు మాయావతి ప్రకటించారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ సమావేశానికి బీఎస్పీ కేంద్ర కార్యవర్గం, జాతీయ, రాష్ట్ర స్థాయిలోని సీనియర్, ఆఫీస్ బేరర్లు హాజరయ్యారు. పార్టీ సైద్ధాంతిక పునాదులను బలోపేతం చేసే దిశగా ఆకాశ్ ఆనంద్ అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటారని ఆశిస్తున్నాము అని బీఎస్పీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌లో విజయం సాధించిన సాయుధ బలగాలను ప్రశంసించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్టు బీఎస్పీ ప్రకటించింది. డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై మాయావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## చైనా ఆయుధాల డొల్లతనాన్ని ఎత్తిచూపిన

# 'ఆపరేషన్ సిందూర్'!

- ఇటీవల ఆపరేషన్ సిందూర్
- చేతులెత్తేసిన పాక్ ఆయుధాలు
- చైనా నుంచి భారీగా ఆయుధాలు కొనుగోలు చేస్తున్న పాక్
- తుస్సుమన్న ఆయుధాలు... దారుణంగా భంగపడిన దాయాది



**నేషనల్ బ్యూరో మే 18(ప్రజాక్షేత్రం):**పొరుగుదేశం పాకిస్థాన్ ఎంతగానో నమ్ముకున్న చైనా ఆయుధ వ్యవస్థల పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ ఆయుధాలు ఘోరంగా విఫలమైనట్లు అనేక నివేదికలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా భారత వైమానిక దాడులను ఎదుర్కోవడంలో చైనా నుంచి సేకరించిన అనేక రక్షణ వ్యవస్థలు చేతులెత్తేశాయని స్పష్టమవుతోంది. భారతీయ, పాశ్చాత్య ఆయుధ వేదికల సమన్వయంతో సాగిన ఈ ఆపరేషన్‌లో చైనా టెక్నాలజీ తేలిపోయింది. ఈ పరిణామాలు చైనా ఆయుధాల విశ్వసనీయత, సమర్థతపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి.

**గగనతల రక్షణలో ఘోర వైఫల్యం**

విశ్వసనీయ సమాచారం ప్రకారం, భారత విమానాలు లేదా క్షిపణులను అడ్డుకోవడంలో పాకిస్థాన్ వినియోగించిన చైనా తయారీ హెచ్‌క్యూ9 వాయు రక్షణ వ్యవస్థ దారుణంగా విఫలమైంది. కీలక సైనిక స్థావరాల వద్ద మోహరించినప్పటికీ, భారత బలగాలు ఈ వ్యవస్థలను సునాయాసంగా ఛేదించగలిగాయి. ముఖ్యంగా బ్రహ్మోస్ వంటి క్షిపణులు ఈ రక్షణ కవచాన్ని సునాయాసంగా ఛేదించాయి. హెచ్‌క్యూ9తో పాటు, హెచ్‌క్యూ 16/ఎల్‌వై80 వంటి ఇతర చైనా వాయు రక్షణ విభాగాల అసమర్థత కూడా బయటపడింది. ఆధునిక భారతీయ, పాశ్చాత్య వ్యవస్థల ముందు ఇవి లక్ష్యాలను గుర్తించడంలో, ప్రతిస్పందించడంలో వెనుకబడ్డాయని తేలింది. అయితే, హెచ్‌క్యూ9 వైఫల్యానికి పాకిస్థాన్ సిబ్బందికి సరైన శిక్షణ లేకపోవడం, కార్యాచరణ లోపాలే కారణమని చైనా జాతీయులు సోషల్ మీడియాలో విమర్శించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి.

**తుస్సుమన్న చైనా క్షిపణులు**

మెరికాకు చెందిన ఏఐఎం120డి వంటి పాశ్చాత్య క్షిపణులకు దీటుగా ప్రచారం పొందిన చైనా తయారీ పీఎల్15 గగనతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణులు కూడా నిర్దేశిత లక్ష్యాలను ఛేదించలేకపోయాయని, కొన్ని సందర్భాల్లో గాల్లోనే మొరాయించాయని తెలిసింది. హోషియార్‌పూర్‌లో స్వాధీనం చేసుకున్న, లక్ష్యాన్ని తాకకుండానే కిందపడిపోయిన పీఎల్15 క్షిపణి శకలాలను భారత సైనిక అధికారులు ప్రదర్శించడం ఈ ఆరోపణలకు బలం చేకూర్చింది. మరోవైపు, "క్యారియర్ కిల్లర్"గా పేరుపొందిన సీఎం400ఏకేజీ గగనతలం నుంచి భూతలానికి ప్రయోగించే క్షిపణిని భారత నేత్ర, అవాక్స్ వ్యవస్థలు ముందుగానే గుర్తించాయి. అధిక వేగం ఉన్నప్పటికీ, స్టెల్త్ లక్షణాలు లేకపోవడం, విన్యాస సామర్థ్యం పరిమితంగా ఉండటంతో దీనిని జామ్ చేయడం, దారి మళ్లించడం సులువైందని నివేదికలు పేర్కొన్నాయి.

**యుద్ధ విమానాలు, రాడార్ల దుస్థితి**

పీఎల్15 క్షిపణులతో కూడిన చైనా నిర్మిత జె10సి, జెఎఫ్17 బ్లాక్ III యుద్ధ విమానాలను పాకిస్థాన్ రంగంలోకి దించినప్పటికీ, అవి భారత వైమానిక దాడులను గణనీయంగా అడ్డుకోలేకపోయాయి. రఫేల్‌లతో సహా పలు భారతీయ విమానాలను జె10సి కూల్చివేసిందంటూ పాకిస్థాన్, చైనా ప్రచార సాధనాలు చేసిన వాదనలకు స్వతంత్ర వర్గాల నుంచి ధృవీకరణ లభించలేదు. కూల్చివేసినట్లు చెప్పబడుతున్న భారత విమాన శకలాలను పాకిస్థాన్ ఇంతవరకు ప్రదర్శించలేకపోయింది. అంతేకాకుండా, మధ్య పంజాబ్‌లోని చునియన్ వైమానిక స్థావరంలో ఉన్న చైనా సరఫరా చేసిన వైఎల్‌సి8ఇ యాంటీ స్టెల్త్ రాడార్‌ను భారత వైమానిక దళం దాడి చేసి ధ్వంసం చేసినట్లు సమాచారం.

**డ్రోన్లు, గైడెడ్ క్షిపణులకూ అదే గతి!**

పాకిస్థాన్ నిఘా, దాడుల కోసం ఉపయోగించిన చైనా తయారీ ఏఆర్1 లేజర్‌గైడెడ్ క్షిపణులను (వింగ్ లూంగ్II డ్రోన్ల ద్వారా ప్రయోగించేవి) భారత గగనతల రక్షణ వ్యవస్థలు లక్ష్యాలను చేరకముందే విజయవంతంగా అడ్డగించాయి... వాటిని నిర్వీర్యం చేశాయి. అదేవిధంగా, పలు చైనా డ్రోన్లను కూడా భారత బలగాలు అడ్డగించి, వాటి శకలాలను ప్రదర్శించాయి. ఈ పరిణామాలు చైనా ఆయుధ వ్యవస్థల నాణ్యత, సమర్థతపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నాయి. పాకిస్థాన్ రక్షణ సామర్థ్యంపై కూడా ఇవి ప్రభావం చూపే అవకాశం ఉంది.



## ఇందిరమ్మ ఇల్లు రాలేదని.. వాటర్ ట్యాంక్ ఎక్కి హల్చల్

**తుంగతుర్తి మే 18(ప్రజాక్షేత్రం):** ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి చనిపోతానంటూ హల్చల్ చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం, వెలుగుపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన బయ్య కనకయ్య జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఇటీవల ఇందిరమ్మ ఇల్లు కోసం గ్రామానికి వచ్చి దరఖాస్తు చేశాడు. అధికారులు విడుదల చేసిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాలేదని మనస్థాపానికి గురై వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానంటూ హల్చల్ చేశాడు. దీంతో గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఎలాగైనా ఇల్లు ఇప్పిస్తామంటూ బతిమిలాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితుడు కిందికి దిగాడు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని గ్రామానికి చెందిన ఓ రాజకీయ పార్టీ నేత తన వద్ద డబ్బులు కూడా తీసుకుని మోసం చేశాడని వాపోయాడు.

## రంగస్థల కళాకారులను ప్రోత్సహించాలి

**సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి**

**నెల్లూరు జిల్లా మే 18(ప్రజాక్షేత్రం)::** కళాకారులకు 'రంగస్థలం' అమ్మఒడి లాంటిదని సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం పెద్దపవనిలో పావని ఆర్ట్స్ ఆధ్వర్యాన ఎం.రాఘవేంద్రరావు స్మారక నాటక కళాపరిషత్ నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీల బహుమతుల ప్రదానోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణమూర్తి హాజరై మాట్లాడారు. రంగస్థల కళాకారులను ప్రోత్సహించినప్పుడే నాటకాలు మనుగడలో ఉంటాయని తెలిపారు. నేటి తరం యువత వాటి పట్ల ఆసక్తి చూపే విధంగా నాటికలు ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా ఎం.రాఘవేంద్రరావు గొప్పతనాన్ని కొనియాడారు. అటువంటి గొప్ప కళాకారుడి శిష్యుడుగా, ఆయన సాంస్కృతిక వారసుడిగా మలిశెట్టి నాగేశ్వరరావు కొనసాగడం అభినందనీయమని పేర్కొన్నారు. నాటిక పోటీల కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం నాటిక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. నాలుగు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శనగా అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి చిగురు మేఘం, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా సౌజన్య కళా స్రవంతి విశాఖపట్నం వారి దేవరాగం, తృతీయ ఉత్తమ ప్రదర్శనగా గోవాడ క్రియేషన్స్ వారి అమ్మ చెక్కిన బొమ్మ నాటికలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, నాటక, సినీ రచయిత జలదంకి సుధాకర్, తదితరులు పాల్గన్నారు.






## బాలుడి నుంచి రూ.2 లక్షలు కాజేసిన ట్యూషన్ టీచర్....పట్టించుకోని పోలీసులు

**జీడిమెట్ల మే 18(ప్రజాక్షేత్రం):**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ట్యూషన్ టీచర్ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ట్యూషన్ కు వచ్చిన బాలుడు నుంచి లక్షల రూపాయలు ట్యూషన్ టీచర్ కాజేశాడు. బాలుడిని ట్యూషన్ టీచర్ అడగటంతో ఇంట్లో దొంగతనం చేసి రెండు లక్షల రూపాయలు సదరు టీచర్ ఇచ్చాడు. బాలుడు రీసెంట్ గా ఐఫోన్ సైతం ట్యూషన్ టీచర్ కు ఇచ్చాడు. తనకు ఐ ఫోన్ వద్దని, డబ్బులు కావాలని చెప్పడంతో బాలుడు ఫోన్ ను అమ్మకానికి పెట్టాడు. మొబైల్ షాప్ ఓనర్ బాలుడు తండ్రికి సమాచారం ఇచ్చాడు. ఈ విషయం తెలిసి బాలుడి తండ్రి అవాక్కయ్యాడు. జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని బాలుడి తండ్రి ఆరోపణలు చేస్తున్నారు. ట్యూషన్ టీచర్ పై చర్యలు తీసుకోవాలని హెచ్ఆర్సీ లో బాలుడు తండ్రి కమల్ ఫిర్యాదు చేశాడు.

## ధాన్యం బస్తాలో డబ్బు దాచిన భర్త.. తెలియక భార్య ఏం చేసిందంటే?

**భద్రాద్రి కొత్తగూడెం మే 18(ప్రజాక్షేత్రం ):**మధ్య తరగతి కుటుంబాల్లో కొంత మంది భార్య భర్తలు ఆర్థిక విషయాలను పంచుకోరు. కొందరు భర్తలు ఆర్థిక లావాదేవీల విషయాలు భార్యలకు చెప్పకుండా ఉంటారు. ఎందుకంటే తమతో డబ్బులు ఉన్నాయని తెలిస్తే అనవసర ఖర్చులు చేస్తారని..దాని వల్ల ఫ్యూచర్‌లో కష్టాలు వస్తే వాటిని అధిగమించడం ఇబ్బందిగా మారుతుందని వాటిని భద్రంగా దాచిపెడుతుంటారు. ఈ విషయాన్ని ఇంట్లో వాళ్లకు తెలియకుండా ఉంచుతారు. అయితే ఇలానే ఓ భర్త ధాన్యం బస్తాలో నగదును దాచి పెట్టిన విషయం తెలియని భార్య ఇంట్లో అవసరాల కోసం ఆ ధాన్యం బస్తాను అమ్మేసింది. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లో వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ చెందిన పోతరాజు వీరయ్య అనే వ్యక్తి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే కుటుంబ అవసరాల కోసం కొన్ని రోజుల క్రితం వీరయ్య తన దగ్గర ఉన్న రెండు ఎద్దులను అమ్మేశాడు. ఎడ్లను అమ్మేయడంతో వీరయ్యకు రూ.1.50 లక్షల నగదు వచ్చాయి. అయితే వీరయ్య ఆ డబ్బును ఇంట్లోని ఓ బియ్యం బస్తాలో దాచి పెట్టాడు. ఈ విషయాన్ని భార్యకు చెప్పలేదు. అయితే ఒక రోజు భర్త పని నిమిత్తం పొలానికి వెళ్లాడు. ఈ క్రమంలో వీరి గ్రామంలోకి విడి ధాన్యం కొనుగోలు చేసే ఓ వ్యాపారి వచ్చాడు. అయితే ఆ బస్తాలో భర్త డబ్బులు దాచి పెట్టాడని తెలియని భార్య ఇంట్లో అవసరాల కోసం ధాన్యం బస్తాను ఆ వ్యాపారికి విక్రయించింది. ఇంతలో పొలానికి వెళ్లిన భర్త పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చాడు. అతని ఇంట్లో ఉన్న ధాన్యం బస్తా కనిపించలేదు. దీంతో టెన్షన్ పడిన వీరయ్య.. ధాన్యం బస్తా గురించి భార్యను అడిగాడు. అయితే ఇంట్లో అవసరాల కోసం ఆ ధాన్యం బస్తాను అమ్మినట్టు భార్య తెలిపింది. దీంతో కంగారు పడిపోయిన భర్త వెంటనే ఆ వ్యాపారి కోసం గ్రామం మొత్తం వెతికాడు.. కానీ ఆ వ్యాపారి ఎక్కడా కనిపించలేదు దీంతో వీరయ్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ వ్యాపారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



## ఆస్తి కోసం తన తమ్ముని భార్యని విడిపించిన అన్న

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 18(ప్రజాక్షేత్రం):** ఆస్తికోసం సొంత తమ్ముని భార్యని విడిపించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని తాళ్ల పల్లి గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. తాళ్లపల్లి గ్రామానికి చెందిన దోస్వాడ బుగ్గయ్యకు, ఇద్దరు కుమారులు, మొదటి కుమారుడు దోస్వాడ రామచంద్రయ్య, రెండవ కుమారుడు, దోస్వాడ వెంకటయ్య, వీరి చదువుల కోసం గత 40 సంవత్సరాల క్రితం దోస్వాడ బుగ్గయ్య, అక్కమ్మ, ఇద్దరూ కుమారులను, చదివించడానికి అప్పట్లో ఊళ్లో, బజార్లు ఊడ్చి తన కుమారులను, చదివిస్తే తమను పోషిస్తారని ఆశతో తన పెద్ద కుమారుడైన దోస్వాడ రామచంద్రయ్య ను ఏడవ తరగతి వరకు తాళ్లపల్లిలో చదివించారు. చిన్న కుమారుడు దోస్వాడ వెంకటయ్య ను, మాత్రం తల్లిదండ్రులు సంపాదించిన ఎకరం నర, భూమిలో పనికి పెట్టి వెట్టిచాకిరి చేయించారు. ఈ భూమిలో దోసాడ వెంకటయ్య రాత్రింబవళ్లు కష్టపడి ఉల్లిగడ్డ పంట పండించాడు. ఈ పండించిన ఉల్లిగడ్డను అమ్ముకొని తన తమ్మునికి తెలియకుండా అట్టి పైసలను దిగమింగాడు. మరుసటి సంవత్సరం తన పాలి వాళ్ల, వద్ద మరో ఎకరం నర భూమిని కౌలుకు తీసుకొని ఆ భూమిలో పత్తి పంట వేయగా ఆ సంవత్సరంలో, ఒక్క లక్ష 50 వేల రూపాయల ఆదాయం వచ్చింది. అట్టి రూపాయలను కూడా రామచంద్రయ్య నే తీసుకెళ్లాడు, గత ఆరు నెలల తర్వాత పండించిన పంట డబ్బులు ఏం చేశావని, దోసాడ వెంకటయ్య, రామచంద్రయ్య ను, అడుగగా, రాజేందర్ నగర్ లో ఒక ఫ్లాట్ కొన్నాను. అదేవిధంగా మల్కాజ్గిరిలో, ఒక ఫ్లాట్ కొన్నాను, అని సాకులు చెప్పి అట్టి డబ్బులను కూడా దిగమింగేశాడు, తన అన్న నే ఇంత మోసం చేస్తాడా, అనుకొని, వెంకటయ్య ఆసుపత్రి పాలయ్యాడు, రామచంద్రయ్య ఆడే నాటకం వెంకటయ్య భార్య గమనించి తల్లిగారింటికి వెళ్లిపోయింది, ఇక చేతిలో ఏమి లేక నా యొక్క భూమిని అమ్ముతానని, వెంకటయ్య దోసాడ రామచంద్రయ్యకు మొరపెట్టుకున్నాడు, అయితే అట్టి భూమిని నేను కొంటాను అని చెప్పి రెండు లక్షల 50 వేల రూపాయలకు బేరం పెట్టాడు, కానీ నీ భార్యని తోలుకొని సంతకాలు పెట్టాలని చెప్పడంతో వెంకటయ్య తన భార్య సువర్ణ దగ్గరికి వెళ్లి బ్రతిమిలాడి వెంకటయ్య సువర్ణ తో చేవెళ్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సంతకం పెట్టి 20,000 రూపాయలు మాత్రమే ఇచ్చాడు, మిగతా డబ్బులు ఇవ్వమని అడిగితే త్వరలోనే ఇస్తారని చెప్పి వెళ్లిపోయాడు, మిగతా డబ్బులు ఇంతవరకు కూడా రాలేదు, కనీసం తిన డానికి తిండి కూడా లేనప్పటికీ తనకున్న, భూమిని అమ్ముతానని చెప్పాడు. దీంతో రామచంద్రయ్య 32 గంటల భూమికి రెండు లక్షల 30 వేల రూపాయలకు ఖరీదు చేశాడు, ఇదే అదనగా భావించి నీ భార్యని తోలుకొని వస్తే చేవెళ్ల సబ్ రిజిస్టర్ లో సంతకాలు పెడితే డబ్బులు ఇస్తానని మోసం చేసి వెంకటయ్య వెంకటయ్య భార్య సంతకాలు చేసిన తర్వాత 20,000 రూపాయలు చేతిలో పెట్టి వెళ్లిపోయాడు. ప్రస్తుతం నాంపల్లి స్టేట్ జవహర్ బాల భవన్ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. భూమి కొన్నప్పుడు డబ్బులు ఎందుకు ఇవ్వరని రామచంద్రయ్య వెంకటయ్య అడగగా కనీసం తినడానికి తిండి కూడా లేదని చెప్పడంతో ఒక కిరాణా షాప్ లో నాలుగైదు సార్లు రేషన్ ఇప్పించి లక్ష రూపాయల వరకు లెక్కలు చూపించాడు. అయినా సరే అనుకొని మిగతా రూపాయలు ఎప్పుడు ఇస్తావు అని అడిగితే నీ డబ్బులు గురించి నేను మందు తాగాలా అని బెదిరింపులకు గురి చేశాడు, దీంతో అట్టి డబ్బులు ఇవ్వడని అడగకుండానే వెంకటయ్య వదిలేశాడు, ఈ తతంగం జరిగినప్పటి నుండి వెంకటయ్య భార్య భూమి అమ్మితే డబ్బులు అప్పుడే ఇస్తారు, కానీ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదు, ఇది మీరు నన్ను మోసం చేస్తున్నారని వెంకటయ్య భార్య సువర్ణ తల్లి గారింటికి వెళ్లిపోయింది, అంతేకాకుండా వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసింది, దీంతో ఆమె పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ, నీ దగ్గర ఉన్నటువంటి భూమిని మీ అన్నకు అమ్మినావు కాబట్టి నీ దగ్గర ఏమీ లేదు నీకు విడాకులు ఇస్తున్నానని విడాకులు ఇచ్చి వెళ్లిపోయింది. దీనికి కారణం దోసాడ రామచంద్రయ్య అని అర్థమవుతుంది. 40 సంవత్సరాల పట్టాభూమి వోక్స్ బోర్డ్ ఆధీనంలోకి వెళ్ళింది. ఈ సంవత్సరం వెంకటయ్య అనారోగ్యంతో ఉండటంవల్ల వేరే వ్యక్తులకు అట్టి భూమిని సగ భాగానికి భూమిని పంట పండించడానికి ఇవ్వగా అట్టి వ్యక్తిపై నేను, సెక్రెటరీ లో సూపర్డెంట్ గా పని చేస్తాను మర్యాదగా వెళ్లిపోండి నేను పోలీసులకు కంప్లైంట్ చేస్తాను మీరు భూమి విడిచి వెళ్ళండి ఆ భూమి నాది అని వారిని పొలంలో వారిపై ఫోన్లో బెదిరింపులకు దోసాడ రామచంద్రయ్య బెదిరింపులకు గురి చేసుకున్నాడు. ఈ విషయమై షాబాద్ తహసిల్దార్ అన్వర్ కు ఫిర్యాదు చేయగా వక్స్ బోర్డ్ భూమి, ఎవరి పట్టా ఆధీనంలో లేదు కాబట్టి ఎవరు భూమిని చేసుకుంటారు. వారిదేనని ఆయన ఆమిచ్చారు. రామచంద్రయ్యది పట్టా భూమి అయితే ఊళ్లో ఉండి వ్యవసాయం చేసుకోమనండి, ఈ బెదిరింపుల పై ఆయన తీవ్రంగా అగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి సేవ చేయని వ్యక్తులకు భూమి ఎక్కడిది, షాబాద్ తాసిల్దార్ అగ్రహం వ్యక్తం చేశారు. భూమి నాది అన్నప్పుడు తల్లికి తండ్రులకు సేవ చేయవలసిన బాధ్యత కొడుకులపై ఎంతైనా ఉందని తల్లికి సేవ చేయని కొడుకులకు ఏ అధికారం ఉండదని, పేర్కొన్నారు, వెంకటయ్య తన తల్లికి అనేకమైనటువంటి సేవలు చేశారని తాళ్లపల్లి గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చారని అటువంటి వారికి అన్నీ సహాయ సహకారాలు ఉంటాయని, ఆయన అన్నారు, తల్లి ప్రాణం పోయేటప్పుడు కూడా వీడియో కాల్ చేసి చూపిస్తేనే తన కొడుకు వచ్చాడని గ్రామస్తులు ఈ విషయం తన దృష్టికి తెచ్చారని ఆయన ఆయన తీవ్రంగా మండిపడ్డారు, వెంకటయ్య పై రామచంద్రయ్య చేసే అపోహలను జిల్లా కలెక్టర్ కు త్వరలోనే ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.




## తిరంగ యాత్ర'లో చైతన్యపురి నేతలు

**శంకర్‌పల్లి మే 18(ప్రజాక్షేత్రం):**

పహల్గం ఉగ్రదాడికి ప్రతి దాడిగా భారత ఆర్మీ ఆపరేషన్ సింధూరితో ప్రతికారం తీర్చుకున్న సందర్భంగా బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ ఆధ్వర్యంలో చైతన్యపురిలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి, దేశభక్తి నినాదాలు చేస్తూ, భారత సైనికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై దాడి చేసి ఉగ్రమూకలను హతమార్చిన సైనికచర్యను ప్రతి భారతీయుడు విజయోత్సవంగా తిరంగా ర్యాలీ నిర్వహించాలీ దేశ రక్షణ దేయంగా ఆపరేషన్ సింధూర్లో పోరాడి ప్రాణాలు అర్పించిన వీర సైనికుడు అమర జవానులు మురళి నాయక్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, రాకేష్, లక్ష్మణ్ గౌడ్, కళ్యాణ్, సాయినాథ్ రాజ్, శైలేష్ యాదవ్, గణేష్, తరుణ్, పవన్, రిషి, మహేష్, గని, చైతన్యపురి డివిజన్ యువ నాయకులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రియుడితో అక్క పరార్.. చెల్లెలితో పెళ్లికి సిద్ధమైన వరుడు.. చివరికి ట్విస్ట్ అదిరింది..!

**ఇలాంటి కష్టం ఎవరికీ రావద్దు..! ఒక సమస్య నుంచి బయట పడుదామనుకుంటే. మరొక దాంట్లో ఇరుక్కున్నారు. కుటుంబ పరువు కాపాడుకోవడం చేసిన పని.. మరింత పరువు పోయేలా చేసింది. అక్కా, చెల్లి ఇద్దరి ఇమేజ్ దారుణంగా డ్యామేజ్ అయింది. మొత్తంగా ఆ ఫ్యామిలీకి ఇప్పుడు తలెత్తుకోకుండా అయింది. ఇంతకీ ఏం జరిగిందంటే..!**

**రాజన్న సిరిసిల్ల జిల్లా మే 18(ప్రజాక్షేత్రం):**

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో ఓ కుటుంబం వివాహ సంబరాలు జరుపుకుంటోంది. తీరా పెళ్లి సమయానికి పెళ్లికూతురు కనిపించకుండాపోయింది. ఆరా తీస్తే, ప్రియుడితో పారిపోయింది. అయితే పరువు పోతుందని భావించిన పెళ్లికూతురు తల్లిదండ్రులు, ఆమె స్థానంలో చిన్న కూతురుని ఇచ్చి పెళ్లి చేసేందుకు సిద్ధం అయ్యారు. చివరికి ఆమె మైనర్ అని తేలడంతో రంగంలోకి దిగిన అధికారులు పెళ్లిని ఆపేశారు. దీంతో వరుస సంఘటనలు ఆ ఇంట తీరని దుఃఖాన్ని మిగుల్చాయి. నారాయణపూర్‌కు చెందిన యువతికి హుస్నాబాద్‌కు చెందిన ఓ యువకుడితో 15 రోజుల క్రితం వివాహం నిశ్చయమైంది. పెళ్లికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బంధువులు, గ్రామస్తులు హాజరయ్యేలా ముహూర్తం కూడా ఖరారయ్యింది. కానీ వివాహానికి ముందురోజు వధువు తన ప్రియుడితో కలిసి ఇంటి నుంచి పారిపోవడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. యువతి తల్లిదండ్రులు షాక్ గురైయ్యారు. పెళ్ళి కొడుకుకి అన్ని విధాలుగా నచ్చజెప్పి, అదే రోజు, అదే ముహూర్తానికి వారి చిన్న కూతురును ఇచ్చి పెళ్లి చేసేందుకు సిద్ధం అయ్యారు. గోప్యంగా పెళ్లి చేద్దామనుకున్నా సమయానికి పెళ్లి మండపానికి అధికారులు చేరుకోవడంతో అసలైన ట్విస్ట్ బయటపడింది. అయితే అమ్మాయి వయస్సు వివాహం జరిగే సమయానికి 18 ఏళ్ళు లేవని, గుర్తు తెలియని వ్యక్తి ద్వారా అధికారులకు సమాచారం చేరింది. వెంటనే స్పందించిన ఐసిడీఎస్ అధికారులు, పోలీసులు పెళ్లి మండపానికి చేరుకున్నారు. ఒక్కసారిగా పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు ప్రత్యక్షం అవ్వడంతో పెళ్లి మండపంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ ఏం జరుగుతుందో అని కాసేపు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకంత ఆందోళనకు గురయ్యారు. రెండు కుటుంబాల



వారిని పిలిచి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు అధికారులు. పరిస్థితిని అర్థం చేసుకున్న అనంతరం తల్లిదండ్రులకు మైనర్ల వివాహాలపై చట్టపరంగా వారికి అవగాహన కల్పించారు. బాల్యవివాహ నిషేధ చట్టం ప్రకారం మైనర్ బాలికలకు పెళ్లి చేయడం శిక్షార్హం అనే విషయాన్ని వివరించారు. ఇటీవలి కాలంలో తల్లిదండ్రులు పిల్లల అభిప్రాయాలను పట్టించుకోకుండా, సామాజిక ఒత్తిడితో పెళ్లిళ్లకు ఒత్తిడి చేయడమొక భయంకరమైన పరిణామంగా మారిందని అధికారులు పేర్కొన్నారు. ప్రేమతో సంబంధాలు ఏర్పరచుకునే యువతీ యువకులను అర్థం చేసుకోవడానికి తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు. అదే సమయంలో మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే వారిలో శారీరక, మానసిక అభివృద్ధికి నష్టం జరుగుతుందని, విద్యాభ్యాసం ఆగిపోతుందని ఐసిడీఎస్ సిబ్బంది స్పష్టం చేశారు. చట్ట రీత్యా కూడా ఇది శిక్షార్హమని పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పారిపోయిన యువతీ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మరో పథకానికి శ్రీకారం

- నేడు నాగర్ కర్నూల్‌కు సీఎం రేవంత్ రెడ్డి
- ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభం
- రూ.12,600 కోట్ల బడ్జెతో రూపకల్పన

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం):**

సీఎం రేవంత్ రెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించనున్నారు. లబ్ధిదారులకు సోలార్ పంపు సెట్లను పంపిణీ చేయనున్నారు. అనంతరం సీతారామాంజనేయ ఆలయాన్ని దర్శించుకొని బహిరంగ సభకు హాజరు కానున్నారు. కార్యక్రమం అనంతరం స్వగ్రామం కొండారెడ్డి పల్లెకు చేరుకొని, అక్కడి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని సీఎంవో వర్గాలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపాయి. రూ.12,600 కోట్ల బడ్జెట్ తో ఇందిర సౌర గిరి జల వికాసాన్ని అమలు చేయనున్నారు. ఒక్కో యూనిట్ కు రూ.6 లక్షల చొప్పున వంద శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు అందజేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్‌వోఎఫ్ఆర్ చట్టం 2006 ప్రకారం 2,30,735 మంది గిరిజనులకు అటవీ భూములపై హక్కులు కల్పించి 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణంలోని అటవీ భూమిపై యాజమాన్యపు హక్కులు కల్పించారు. ఆ భూ ఉత్పాదకత ద్వారా ఆర్థికంగా మెరుగుపడాలని, జీవనోపాధి పెరుగుతుందని ప్రభుత్వం ఆలోచన. అయితే, భూ హక్కులు కల్పించిన తర్వాత వచ్చిన ప్రభుత్వాలేవీ ఆర్‌వోఎఫ్ఆర్ భూముల అభివృద్ధికి కృషి చేయలేదని ప్రభుత్వం చెబుతున్నది. దీంతో సీఎం ఆదేశాల మేరకు వంద శాతం గ్రాంట్‌తో సోలార్ పంపు సెట్లను పంపిణీ చేసి, ఆ తర్వాత బిందు సేద్యంతో ఉద్యానవన తోటలు పెంచవచ్చనేది సర్కార్ భావన. తద్వారా గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరునన్నది. 2025 26 నుంచి 2029 2030 వరకు ఐదు సంవత్సరాల పాటు సబ్సిడీ ప్రాతిపాదికన, సంతృప్త పద్ధతిలో ఈ స్కీమ్‌ను అమలు చేయనున్నారు. మినిమం రెండున్నర ఎకరాలు కలిగి ఉంటేనే ఈ పథకానికి అర్హులు.





## బహుజన యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాచమల్ల జయసింహ

**శంషాబాద్ మే 18(ప్రజాక్షేత్రం):** మున్సిపాలిటీ లోని 10 వ వార్డు తొండుపల్లి లో బహుజన యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగినది. కమిటీ సభ్యులు మరియు పూర్వ అధ్యక్ష ఉపాధ్యక్షులు అందరూ కలిసి ఏకగ్రీవ ఎన్నికగా రాచమల్ల జయసింహ ని అధ్యక్షులుగా, తుప్పర సునీల్ ని ప్రధాన కార్యదర్శిగా, మంద శివ ని ఉపాధ్యక్షుడు గా, బూర్గుల కృష్ణ ని కోశాధికారిగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సలహా దారులు మరియు ఇతర కమిటీ మెంబెర్స్ ని కూడా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రాచమల్ల జయసింహ మాట్లాడుతూ తన పై నమ్మకంతో అధ్యక్షుడుగా ఏకగ్రీవ ఎన్నిక చేసినందుకు కమిటీ సభ్యులందరికి ధన్యవాదాలు ఈ సంస్థ ద్వారా దేశ జనాభా లో ఎక్కువ శాతం ఉన్న బిసి, ఎస్సి,ఎస్టీ వర్గాల యువత అభివృద్ధి కోసం పని చేస్తామని దీనికి బహుజనులందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాచమల్ల రాజు, శ్రీనివాస్, నర్సింహ, శేఖర్, రవీందర్, మదన్, నితిన్, రుతిక్, మిట్టు, బూర్గుల నర్సింగ్ రావు, అశోక్, కృష్ణ , తుప్పర అశోక్, సునీల్, శేఖర్, సునీల్, కిషోర్,పవన్, మహేష్, సాయి కిరణ్ , మంద శివ సుధాకర్, మధు, ప్రసాద్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై ఎమ్మెల్యే మెగారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**వనపర్తి మే 18(ప్రజాక్షేత్రం):**

మాజీమంత్రి నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీమంత్రి నిరంజన్ రెడ్డి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కృష్ణానది స్థలాన్నిఆయన ఆక్రమించారని విమర్శించారు. ఆదివారం వనపర్తిలోని కాంగ్రెస్ కార్యాలయంలో మెగారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆ నది పరివాహక ప్రాంతంలో మట్టిని తోడేస్తూ, దుర్వినియోగం చేస్తూ ఆయన భూ కబ్జాల నిరంజన్ రెడ్డిగా మారారని ఆరోపణలు చేశారు. గద్వాల జిల్లా మానవపాడు మండలం చందూరు శివారులోని సర్వే నంబరు 57లో విలువైన భూమిని నిరంజన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు కబ్జా చేశారని మండిపడ్డారు. వారు ఆ భూమిని కబ్జా చేసినట్లు ఆధారాలతో సహా నిర్ధారణ అయిందని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో నిరంజన్ రెడ్డి రూ.25 లక్షల సబ్సిడీ తీసుకుని ఆయన బిడ్డల పేర్ల మీద ఆ భూమిని మార్చుకున్నారని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూ వనపర్తి నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిరంజన్ రెడ్డి వ్యవహారాన్ని ఆధారాలతో సహా బట్టబయలు చేశామని అన్నారు. నిరంజన్ రెడ్డిని బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్ సస్పెండ్ చేస్తారా, సమర్థిస్తారా తేల్చాలంటూ సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో 90 శాతం పనులను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూర్తి చేశామని నిరంజన్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మినీ అంగన్‌వాడీలకు సర్కారు దగా!..

### పెంచిన వేతనాలు చెల్లించకుండా పాత జీతాలే చెల్లింపు
### రాష్ట్ర మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ మండిపాటు

**హైదరాబాద్ మే 18(ప్రజాక్షేత్రం):**

వేతనాలు పెంచినట్టే పెంచి పాత జీతాలు చెల్లిస్తూ తెలంగాణ సర్కారు తమను మోసం చేసిందని మినీ అంగన్‌వాడీ టీచర్లు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం 3,989 మినీ అంగన్‌వాడీ టీచర్లను అప్‌గ్రేడ్ చేసిందని, వేతనాలు పెంచే క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని గుర్తుచేశారు.


కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన అంగన్‌వాడీలతో సమానంగా పనిచేస్తున్న తమను గుర్తించకపోగా, హెల్పర్లకు ఇచ్చే రూ.7,800 వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని వాపోయారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సీతక్క 3,989 మినీ అంగన్‌వాడీ టీచర్లను అప్‌గ్రేడ్ చేస్తూ ఫైలుపై తొలి సంతకం చేశారని, హెల్పర్లను కూడా నియమిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

2024 జనవరి నుంచి మూడు నెలలపాటు పెరిగిన వేతనం రూ.13,600 చెల్లించి, ఆ తర్వాతి నెల నుంచి ఇవ్వడం మానివేశారని వాపోయారు. మంత్రి హోదాలో సీతక్క చేసిన తొలి సంతకానికి విలువలేదా..? అని ప్రశ్నించారు. ప్రస్తుతం 12 నెలల వేతనం పెండింగ్‌లో ఉన్నదని తెలిపారు. మంత్రులు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా పెంపుదల చేసిన దాని ప్రకారం 12 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని, హెల్పర్లను నియమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల 5వ తేదీలోపే వేతనాలు అందించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రేణుక, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అపూర్వ సమ్మేళనం

**నాగారంమే 16(ప్రజాక్షేత్రం):** ఆత్మీయ కరచరనాలు, పలకరింపులు, భావోద్వేగాల నడుమ పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా సాగింది. మండలంలోని పస్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(1996 97) బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఒక చోటికి చేరి సందడి చేశారు. మధుర స్మృతులను నెమరేసుకొని, సాధకబాధకాలను పంచుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత కలుసుకోవడంతో ఆనంద పరవశంలో మునిగితేలారు. అనంతరం అలనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురువులు వెంకన్న, నారాయణ, పురుషోత్తం, నర్సిరెడ్డి, నీరజ, అలనాటి విద్యార్థులు పాల్గొన్నారు.




## జులై 3 నుండి అమర్ నాథ్ లో భక్తులకి సిద్దిపేట అన్న ప్రసాదం..

**ప్రజాక్షేత్రం ప్రతినిధి:**

సిద్దిపేట ఆధ్యాత్మిక, ధార్మిక సామజిక సేవలకు నెలవు గా మారిందని ఇటీవలే కేదార్ నాథ్ లో అన్నదానం కార్యక్రమం నిర్వహించి జులై 3 నుండి అమర్ నాథ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని.. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. గత 14 సంవత్సరాలుగా అమర్ నాథ్ లో సిద్దిపేట అన్న ప్రసాదం జరగం సంతోషం గా ఉందని ఈ కార్యక్రమం ఇలానే కొనసాగాలని హరీష్ రావు అన్నారు.. అందుకు నా సంపూర్ణ సహకారం అందిస్తానని చెప్పారు.. మంచు కొండల్లో అమర్ నాథ్ యాత్ర కు వచ్చే భక్తులకు మీరు చేసే సేవా గొప్పదని అ ఫలం సిద్దిపేట ప్రజలందరికి దక్కలాన్నారు.. ఈ సందర్భంగా అమర్ నాథ్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరణ చేసారు..

## విద్య ఉద్యోగం కోసమే కాదు..
## దేశం, సమాజం పట్ల బాధ్యత ను పెంచుతుంది..



- **చదువు లేకుంటే జీవితానికి అర్థం లేదు...**
- **ఐక్యత తో ఆలయాన్ని, సమాజాన్ని దిన దినాభివృద్ధి చేస్తున్న నిలకంఠ సమాజం ఆదర్శంగా నిలుస్తుంది...**
- **శ్రీ గౌరీ నీలకంటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు .**


**ప్రజాక్షేత్రం ప్రతినిధి:**

సిద్దిపేట పట్టణం లోని శ్రీ గౌరీ నిలకంఠ దేవాలయం లో జరిగిన 34 వ వార్షికోత్సవం సందర్బంగా జరిగిన కళ్యానోత్సవం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు..ఈ సందర్బంగా మాట్లాడుతు.. అందరి ఐక్యత తో దేవాలయాన్ని దినదిన అభివృద్ధి చేస్తు నిలకంఠ సమాజం ఎంతో ఆదర్శం గా నిలుస్తుందన్నారు.. కర్ర తో చేసిన రథం అద్భుతం గా ఉందన్నారు.. రథం గురించి ఏర్పాటు చేసిన భవనం నేడు ప్రారంభించు కోవడం సంతోషమన్నారు.. ఈ సందర్బంగ పదవ తరగతి, ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులును శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.. విద్యను ప్రోత్సహించడం అనేది మంచి కార్యక్రమన్నారు..విద్య ఉద్యోగం కోసమే కాదు దేశం పట్ల, సమాజం పట్ల మన బాధ్యత ను పెంచుతుందని తెలిపారు..చదువులేకపోతే జీవితానికి అర్థం లేదు సూచించారు.. సాయంత్రం జరిగే రథోత్సవం సందర్బంగా రథాన్ని అద్భుతం గా తయారు చేసిన శిల్పి ని సన్మానం చేశారు.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు పురస్కారాలు అందజేశారు...



## నూతన వధులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక ప్రజాక్షేత్రం మే 18న్యూస్:**అక్బర్ పేటభుంపల్లి మండలం పోతారెడ్డి పేట గ్రామానికి చెందిన శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి కుమారుడు శ్రీకాంత్ చారి శ్రీతిక వివాహం శ్రీ రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ (నగరం) హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన *దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు. శ్రీనివాస్ రెడ్డి ఈకార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# చౌదరిపల్లి భూములపై నిగ్గు తేల్చండి..!!

**దుబ్బాక ప్రజాక్షేత్రం మే 18 న్యూస్**

294/4, 294/5 సర్వే నంబర్లపై సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి ఉత్తర్వులు నలుగురు సభ్యులతో రెవెన్యూ కమిటీ గతంలో ఇచ్చిన ఉత్తర్వుల నిలుపుదల హైదరాబాద్, మే 18 సిద్దిపేట జిల్లా అక్బర్‌పేటభూంపల్లి మండలం చౌదరిపల్లి గ్రామంలోని వివాదాస్పద భూములపై వాస్తవాలను నిగ్గు తేల్చాలని కలెక్టర్ మనుచౌదరి నిర్ణయించారు.

ఈ గ్రామంలో సర్వే నంబర్ 294లోని కొన్ని బై నంబర్ల భూమి మీద వివాదం ఏర్పడిన నేపథ్యంలో సమగ్ర విచారణకు ఆయన ఆదేశించారు. భూవివాదం, దాని స్వభావాన్ని నిర్ధారించటం కోసం నలుగురు సభ్యులతో కూడిన రెవెన్యూ కమిటీ ఏర్పాటుచేశారు.

ఈ కమిటీ పూర్తిస్థాయి విచారణ జరిపి ఇచ్చే నివేదిక ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ మేరకు గతంలో తాను ఇచ్చిన బీ1/2479/2024 ఉత్తర్వులను నిలుపుదలచేస్తూ శనివారం ఆదేశాలు జారీచేశారు. చౌదరిపల్లి గ్రామం సర్వే నంబర్ 294లోని భూములపై 19 మంది రైతులు గతంలో కోర్టును ఆశ్రయించారు. 294/4, 294/5 సర్వే నంబర్‌లో సబ్ నంబర్లతో ఉన్న 19 మంది రైతులకు చెందిన దాదాపు 12 ఎకరాల 15 గుంటల భూమిపై కొందరు రైతులు గత ఏడాది సెప్టెంబర్ 13న హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వారి వాదనలు విన్న హైకోర్టు..ఆయా భూములపై విచారణ జరిపి సరైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది.

కోర్టు ఆదేశాల మేరకు ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఆ భూములపై సమగ్ర విచారణ చేశారని, స్థానిక తహసీల్దార్, ఆర్డీవో ఇచ్చిన నివేదికల ఆధారంగా 1953 నుంచి అవి పట్టా భూములే అని ఈ ఏడాది ఏప్రిల్ 21న ఉత్తర్వులు ఇచ్చారు. కాగా ఇటీవల వల్లపు బక్కయ్యతోపాటు మరి కొంతమంది రైతులు సర్వే నంబర్ 294లోని భూమిని ఎవరికీ విక్రయించలేదని, ఎవరికీ బదిలీ చేయలేదని, పట్టాలోని లోపాలు సరిదిద్ది ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని అభ్యర్థించారు.

ఈ నేపథ్యంలో బక్కయ్య, మరి కొంతమంది రైతుల అభ్యర్థన మేరకు మరోసారి సమగ్ర విచారణ జరుపాలని నిర్ణయించినట్టు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విచారణ కోసం జిల్లా రెవెన్యూ అధికారి, సిద్దిపేట ఆర్డీవో, లాండ్ రికార్డ్స్ సర్వే శాఖ ఏడీ, అక్బర్‌పేట్‌భూంపల్లి తహసీల్దారుతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మరోసారి రైతులకు నోటీసులు ఇచ్చి, సమగ్ర విచారణ జరుపుతుందని, అంతవరకు ఈ ఏడాది ఏప్రిల్ 21న తాను జారీచేసిన బీ1/2479/2024 ఉత్తర్వులు నిలుపుదలలో ఉంటాయని పేర్కొన్నారు.

**ఇదీ నేపథ్యం..**

దుబ్బాక నియోజకవర్గం అక్బర్‌పేట్‌భూంపల్లి మండలంలోని చౌదరిపల్లిలో సర్వే నంబర్ 294లో 178.05 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి 294/1 నుంచి 294/10 వరకు ఉన్న బై నంబర్లలో



విస్తరించి ఉన్నది. సేత్వార్, కాస్రా పహాణీ రెవెన్యూ రికార్డుల్లో ఈ మొత్తం ప్రభుత్వ భూమిగా ఉన్నది. ఇందులో 294/1 నుంచి 294/3 వరకు ఉన్న 51 ఎకరాలు ఇప్పటికీ ప్రభుత్వ భూమిగానే ఉండగా, 294/4 నుంచి 294/10 సర్వే నంబర్లలో ఉన్న భూమి మాత్రం ప్రైవేటు పట్టాకు ఎక్కినట్టు రెవెన్యూ రికార్డులు చెప్తున్నాయి. ఆ భూమిలో అదే గ్రామానికి చెందిన కుమ్మరి, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన కొంతమంది రైతులు చాలాకాలంగా వ్యవసాయం చేసుకుంటున్నారు.


ఈ భూము తమ తాతల నుంచి తమకు వారసత్వంగా అసైన్డ్ పట్టా భూములుగానే వస్తున్నాయని రైతులు చెప్తున్నారు. అసైన్డ్ ల్యాండ్స్ అంటే అమ్మడానికి వీలు ఉండదు. అలా కాకుండా విక్రయిస్తే, పీవోటీ యాక్ట్ ప్రకారం స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే, ఈ భూముల్లోని 74 ఎకరాల వరకు కొంతమంది ప్రముఖ వ్యక్తులు కొనుగోలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి.

ముందుగా ప్రముఖ వ్యక్తులకు చెందిన అనుచరులు రైతుల వద్దకు వెళ్లి లీజు పేరుతో వారి భూములను తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. భూమిని లీజుకు తీసుకున్న వ్యక్తులు పట్టా మార్పిడి చేసి కొంతమంది ప్రముఖ వ్యక్తులకు విక్రయించినట్టు ఇటీవల చౌదరిపల్లి గ్రామానికి చెందిన రైతులు కొందరు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. అలాగే జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అదే సర్వేనంబర్‌లోని 294/4, 294/5 భూముల మీద కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత....

**దుబ్బాక ప్రజాక్షేత్రం మే 18 న్యూస్**

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డుకు చెందిన పెద్దపులి రామకృష్ణ 50.000/రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును *దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకుశ్రీనివాస్ రెడ్డిఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరు వెంకటస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## పిడుగుపాటుకు క్రికెట్ ఆడుతున్న విద్యార్థులు యశ్వంత్ ప్రసాద్ మృతి

- **మృతుల కుటుంబాలను పరామర్శించిన గజ్వేల్ బీ ఆర్ యస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి**
- **చిన్నారులు మృతితో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి**

ప్రజాక్షేత్రం గజ్వేల్ టౌన్ : తూప్రాన్ మండలం పడాలపల్లి గ్రామంలో రెండు గంటల ప్రాంతంలో అకాల వర్షం పడటం వలన క్రికెట్ ఆడుతున్న చిన్నారులు వర్షంలో తడవకుండా ఉండటానికి చెట్టు కింద ఉండడంతో వర్షం వలన ప్రకృతి వైపరీత్యము వలన ప్రమాదవశాత్తు పిడుగులు పడడంతో యశ్వంత్ ప్రసాద్ అనే చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇంకొక చిన్నారి తీవ్రంగా గాయపడటంతో ఆర్.ఎం ఆస్పత్రికి తరలించడం జరిగింది. చిన్నారులు మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్క కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు వెంటనే ప్రభుత్వం స్పందించి మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చనిపోయిన చిన్నారులు కుటుంబాలు పేద కుటుంబాలని రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలని తెలిపారు. వెంటనే కలెక్టర్ ఆర్డీవో స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామంలో పర్యటించి మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని అధికారులను కోరారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ కౌన్సిలర్లు దుర్గారెడ్డి చంద్రారెడ్డి ప్రభాకర్ రెడ్డి వీరేష్ ఆంజనేయులు మహేష్, గ్రామస్తుల తదితరులు ఉన్నారు.








## పల్లె చిన్నది అయిన అభివృద్ధిలో మిన్న
## కోదండ రావు పల్లి గ్రామం..


- **పోచమ్మ దేవాలయ ఉత్సవాలకు రూ. 50వేలు విరాళం గా ఇచ్చిన హరీష్ రావు.**
- **నారాయణ రావు పేట మండలం కోదండ రావు పల్లి గ్రామం లో జరిగిన పోచమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు..**

**ప్రజాక్షేత్రం:** నారాయణ రావు పేట మండలం కోదండ రావు పల్లి గ్రామం లో జరిగిన శ్రీ పోచమ్మ దేవాలయ ఉత్సవం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. కోదండ రావు పల్లి చిన్నది అయిన.. అభివృద్ధి లో మిన్న అని, పల్లె ప్రజల మనసు పెద్దదని హరీష్ రావు అన్నారు.. కాళేశ్వరం జలాలతో ఎండ కాలం కూడా చెరువుల్లో కాలువల్లో జల కళ ఉందన్నారు..పదేళ్ల లో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసామని అ అమ్మవారి దీవెన తో అన్నింటా దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు..ఈ సందర్బంగా ఆలయ వార్షికోత్సవం సందర్బంగా రూ. 50 వేలు విరాళంగా ఇచ్చారు..ఆలయ నిర్వహకులు, గ్రామస్తులు హరీష్ రావుని సత్కరించారు..



## జవాన్ ఇంటికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శ

**దుబ్బాక ప్రజాక్షేత్రం మే 18 న్యూస్** అక్బర్ పేటభూంపల్లి మండలం చౌదరపల్లి గ్రామం జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం చెరుకు శ్రీనివాస్ రెడ్డి. భూమి రక్షణ కోసం నేను ఎప్పుడూ కూడా మీకు అండగా ఉంటానని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈ భూమికి సంబంధించిన విషయం గురించి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి గారితో ఈరోజు మాట్లాడినా త్వరలోనే మీ సమస్య పరిష్కారము చేస్తానని వారు భరోసానివ్వడం జరిగింది. దేశం కోసం దేశ పౌరులు భద్రతా కోసం పాటు పడుతున్న జవాన్ కుటుంబాన్ని మేము ఎల్లప్పుడు గుర్తు పెట్టుకుంటామని దేశ రక్షణలో భాగంగా పోరాటం చేస్తున్నటువంటి జవాన్ భూమిని కొందరు భూ కబ్జాదారులు గుంజుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదు. ఈ భూమి విషయంలో ఎలాంటి పెత్తందారుల హస్తం ఉన్న వారిని చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి దృష్టికి తీసుకుపోతామని తెలియజేయడం జరిగింది.... అదేవిధంగా దేశ సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న జవాన్ రామస్వామి గారితో ఫోన్లో మాట్లాడి వారికి భరోసాని ఇవ్వడం జరిగింది.





# బన్నీ ట్రిపుల్ రోల్..

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ హిట్‌మేకర్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'AA22' మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'పుష్ప 2: ది రూల్' సినిమాతో పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా గుర్తింపు పొందిన అల్లు అర్జున్, ఈ చిత్రంలో నెక్స్ట్ లెవెల్ నటనా సత్తాను మరోస్థాయికి తీసుకెళ్లనున్నారు. ఈ సినిమాకు సంబంధించి వస్తున్న అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సంచలనం రేపుతున్నాయి. తాజాగా, అల్లు అర్జున్ ఈ చిత్రంలో మూడు విభిన్న పాత్రలలో నటిస్తున్నారనే సమాచారం బయటకు వచ్చి, అభిమానులను ఆనందంలో ముంచెత్తింది.

ఈ సినిమా గురించి మొదట డ్యూయల్ రోల్‌లో అల్లు అర్జున్ కనిపిస్తారని, ఒక పాత్రలో హీరోగా, మరొకటి నెగెటివ్ షేడ్స్‌తో ఉంటుందని ఊహాగానాలు వచ్చాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం, అల్లు అర్జున్ రెండు కాదు, మూడు పాత్రలలో నటిస్తున్నారట. మూడో పాత్ర పూర్తిగా అనూహ్యంగా, అల్లు అర్జున్ కెరీర్‌లో ఇప్పటివరకూ చూడని 'నెవర్ బిఫోర్, ఎవర్ ఆఫ్టర్' లుక్‌లో ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించాయి. అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం హాలీవుడ్ స్థాయి విజువల్స్, భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. మూడో పాత్రకు సంబంధించి ఇప్పటివరకూ స్పష్టమైన సమాచారం లేనప్పటికీ అట్లీ గత చిత్రాల్లో కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషనల్ డెప్త్‌ను అద్భుతంగా చూపించే అవకాశం ఉందని అంటున్నారు.

ఈ సినిమా కోసం అల్లు అర్జున్ తన ఫిట్‌నెస్, స్టైలింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మూడు పాత్రలకు తగ్గట్టుగా విభిన్న శారీరకె మార్పులు, కొత్త లుక్‌లతో సిద్ధమవుతున్నారు. మూడో పాత్ర కోసం పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారని సమాచారం.

# చాలా అవమానాలు ఎదురుకున్నా..



కెరీర్ బిగిన్నింగ్‌లో ప్రతి ఒక్కరు బాడీ షేమింగ్‌ను ఎదుర్కొన్ని ఉంటారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ నుండి వచ్చిన కూడా ఏదో ఒక దగ్గర ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. తాజాగా హాట్ బ్యూటీ అనన్య పాండే కూడా ఇలాంటి అవమానాలు చాలా ఎదురు కున్నట్లుగా తెలిపింది. బాలీవుడ్ నటుడు చుంకీ పాండే కూతురిగా ఇండస్ట్రీలోకి వచ్చింది అనన్య. 2019లో వచ్చిన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' చిత్రం ద్వారా ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాలోనే తనదైన నటనతో అలరించింది.

ఆ తర్వాత వరుస హిట్ కొట్టి అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఇటీవలే అక్షయ్ కుమార్ సరసన 'కేసరి – చాప్టర్ 2'లో కనిపించింది. ప్రస్తుతం లక్ష్య సరసన 'చాంద్ మేరా దిల్' కోసం సిద్ధమవుతున్నది అనన్య. ఇలా వరుస సినిమాలో నటిస్తున్న ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇందులో భాగంగా అందరూ హీరోయిన్లలానే తానుకూడా బాడీ షేమింగ్‌ను ఎదుర్కొన్నాననీ చెప్పకొచ్చింది. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. 'నేను చాలా చిన్న ఏజ్ 18 – 19 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. అప్పడు చాలా సన్నగా ఉండేదాన్ని. దాంతో ఇండస్ట్రీలో నా పర్సనాలీటి పై చాలా కామెంట్స్ చేశారు. అగ్గిపుల్ల లా ఉన్నావు, నీ కాళ్ళు కోడి కాళ్ళలా ఉన్నాయి.. నీ శరీరం సరైన ఆకారంలో లేదు అంటూ కామెంట్స్ చేశారు. ఏజ్ కి తగ్గట్లుగా శరీరంలో మార్పులు జరుగుతాయి. ఇప్పడిప్పడే నా శరీరం సహజంగానే మారుతుంటే.. ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంది అంటున్నారు. ఆడవాళ్లు ఎలా ఉన్నా.. ఇలాంటి విమర్శలు తప్పవు. కాబట్టి, పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ పోతే సరిపోతుంది' అంటూ చెప్పకొచ్చింది అనన్య.

# సూర్యతో ప్రేమలు బ్యూటీ..





టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన చిత్రం సెట్స్‌పైకి వెళ్లబోతోంది. హీరో సూర్య హీరోగా, దర్శకుడు వెంకీ అట్లూరి రూపొందిస్తున్న కొత్త సినిమా ఈ రోజు ఉదయం హైదరాబాద్‌లోని ప్రముఖ రామానాయుడు స్టూడియోలో గ్రాండ్‌గా ప్రారంభం కానుంది. ఈ చిత్రంలో యంగ్ అండ్ టాలెంటెడ్ నటి మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ నిర్మాత నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

వెంకీ అట్లూరి, తన రొమాంటిక్ అలాగే ఎమోషనల్ కథలతో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. సూర్యతో ఆయన చేస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. సూర్య, తనదైన శైలిలో యాక్టింగ్‌తో ఈ సినిమాలోనూ మెప్పించనున్నారని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక మమిత బైజు, తన సహజమైన నటనతో ఇప్పటికే దక్షిణాది సినిమాల్లో గుర్తింపు పొంది ప్రేమలతో తెలుగు వారికి కూడా దగ్గరైంది... ఈ సినిమాలో ఆమె పాత్ర కూడా కీలకంగా ఉంటుందని తెలుస్తోంది.

ప్రముఖ నిర్మాత నాగవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నాగవంశీ గత చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న నేపథ్యంలో, ఈ సినిమాపై కూడా అందరి దృష్టి నెలకొంది. సినిమా ఓపెనింగ్ కార్యక్రమం రేపు రామానాయుడు స్టూడియోలో జరగనుండటంతో, సినీ పరిశ్రమలోని పలువురు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది.

ఈ సినిమా కథ, ఇతర నటీనటులు, సాంకేతిక బృందం వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. సూర్య, వెంకీ అట్లూరి, మమిత బైజు కలయికలో రాబోతున్న ఈ చిత్రం ఖచ్చితంగా ఒక బిగ్ ఎంటర్‌టైనర్‌గా నిలిచే అవకాశం ఉంది.

# ట్యాక్సీవాలా రిలీజ్ చేయొద్దనుకున్నాం..



విజయ్ దేవరకొండ నటించిన లేటెస్ట్ మూవీ కింగ్ డమ్ త్రినాథ రావు నక్కిన డైరెక్షన్ లో వచ్చిన ఈ మూవీకి మంచి హైప్ ఉంది. ఈ మూవీ జులై 4న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్లు జోరుగా చేస్తున్నారు. విజయ్ దేవరకొండ ఈ మూవీ ప్రమోషన్లలో ఫుల్ బిజీగా ఉంటున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విజయ్.. ట్యాక్సీవాలా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ట్యాక్సీవాలా సినిమా గురించి నాకు రాహుల్ సాంకృత్యన్ కథ చెప్పి నప్పడే చాలా నవ్వుకున్నాను. ఆ మూవీ కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకంతోనే చేశాం. ప్రతి సీన్ అయిపోయిన వెంటనే మానిటర్ లో చూసి నవ్వుకున్నాం.

ఆ మూవీ షూట్ అయిపోయిన తర్వాత నాకు ప్రొడ్యూసర్లు ఫోన్ చేశారు. వాళ్ల వాయిస్ లో సీరియస్ నెస్ కనిపించింది. ఏమందో అని టెన్షన్ పడ్డాను. ఆ మూవీ ఔట్ పుట్ చూస్తే నాకు అస్సలు నచ్చలేదు. వాళ్లు ఈ మూవీని ఆపేద్దాం. వేరే మూవీని గ్రాండ్ గా రిలీజ్ చేద్దాం అన్నారు. ఎందుకంటే మూవీకి బీజీఎం కరెక్ట్ గా లేదు. అప్పడు నేను, డైరెక్టర్ కలిసి వేరే మ్యూజిక్ డైరెక్టర్ ను తీసుకొచ్చింది బీజీఎం ఇప్పించాం. అప్పడు రిలీజ్ చేస్తే మంచి హిట్ అయింది. నా నమ్మకం నిలబడింది. అల్లు అరవింద్ గారు ఆ విషయంలో నన్ను నమ్మారు. ఆయన నమ్మకాన్ని నేను నిలబెట్టుకున్నాను' అంటూ చెప్పకొచ్చారు విజయ్. ఇక కింగ్ డమ్ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330